THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందాలు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	,, 14-00
3 నెలలకు	,, 7-00
విడిగా	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 18 సంచిక 225 | హైదరాబాదు శుక్రవారం 27 ఆగస్టు 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. H 92

సిమెంటుపై కంట్రోలు తొలగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 26

ప్రభుత్వానికి అవసరమయ్యే సిమెంటువివయంలో మినహా సిమెంటు పంపిణీని ధరను డీకంట్రోలుచేయుటకు కేంద్రప్రభుత్వం సూత్రప్రాయముగా నిర్ణయించినదని నేడు లోకసభలో ప్రధాని లాల్ బహాదర్ శాస్త్రి తెలిపారు. ఉత్పత్తిని హెచ్చించడానికి ప్రోత్సాహకరంగా ఈ నిర్ణయం తీసుకొనబడింది. ఈ డీకంట్రోలు పథకం వివరాలను ప్రభుత్వం రూపొందిస్తున్నది.

కాశ్మీర్‌లో రక్షణదళాల ప్రశంసనీయమైన పాత్ర

స్వీయ రక్షణకు పోరాడక తప్పడంలేదని రాష్ట్రపతి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26

పాకిస్తాన్ రెచ్చగొట్టుతున్నా గత పదిహేను సంవత్సరాలనుండి దానితో ముఖాముఖి ఘర్షణలనుభారత దేశం నివారిస్తూ వచ్చిందని ఐనాతప్పనిసరి పరిస్థితులందు ముందుకు రాక తప్పదని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

ఎట్టి ఇబ్బందులనైనా భారతదేశం ఎదుర్కొని నిర్జించగలదని నేడు జమ్మూకాశ్మీర్ ప్రజలకు ఇచ్చిన సందేశంలో తెలిపారు.

రాష్ట్రపతి పాక్ విద్రోహుల నిర్మూలనలో భారత సైన్యంకృషిని ప్రశంసించారు. కొన్ని సందర్భాలలో స్వీయరక్షణకు దాడులచేయడము తప్పనిసరి కాగలదని మన సైనికులు ఆ పనినే చేస్తున్నారని మన సైన్యం ఎట్టి పరిస్థితులనయినా ఎదుర్కొని ఉత్తమ సంప్రదాయాల నిలబెట్టగలదని అన్నారు వీరు,

నేటిఉదయం రక్షణమంత్రి త్యాగరాజన్‌ను వెంటనిడుకొని రాష్ట్రపతి శ్రీనగరుకు వెళ్ళవచ్చారు అప్పుడు వై సందేశాన్ని ఆలిండియా రేడియోకై ఇచ్చారు

కాశ్మీరు విమానాశ్రయంలో దిగగానే అక్కడికి విచ్చేసిన సైనికుల నుద్దేశించి ప్రసంగించారు. సైనిక ఆస్పత్రికి వెళ్ళి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. జవాన్ల సంక్షేమనిధికి రు. 8 వేల విరాళమిచ్చారు. భారత సైనికులు పట్టుకొనిన కొందరు పాక్ విద్రోహులనుగూడా రాష్ట్రపతి చూచారు. రాష్ట్రపతిని కాశ్మీరుప్రభుత్వ మరియు సైనికఅధికారులు కలిశారు. విమానాశ్రయంలో సైనికుల నుద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రపతి భారత రక్షణదళాలు జమ్మూ-కాశ్మీరులో సాధిస్తున్న విజయాలకు తాము సంతసిస్తున్నామన్నారు. శాంతినే మనం విశ్వసిస్తూ ఉన్నామని అందువల్లనే కచ్ వివాద పరిష్కారానికి ఒప్పందం చేసుకున్నామని ఆ ఒప్పందంపై ఇంకా సంప్రదింపులు ప్రారంభం ఐనవో లేదో కాశ్మీరు పైకి పాకిస్తాన్ పెద్దపెట్టున దుండగుల పంపినదని కాశ్మీర్ ప్రజలు ఎట్టి ప్రమోహానికి లోనుకాక ప్రభుత్వానికి విశ్వాసపాత్రంగా ఉండటం పాక్ విద్రోహుల అచూకీని ఇస్తుండటం ప్రశంసనీయంగా ఉన్నదని అన్నారు.

పాకు విద్రోహుల ఆటకట్టింపు

యుద్ధవిరమణ రేఖనిదాటి దాని సమీపంలో తిత్వాల్ విభాగమందు భారత దళాలు రెండు స్థావరాలను ఆక్రమించుకోవడానికి గల కారణాలు నేడు తెలిశాయి. ఈ మార్గం గుండానే పాకిస్తాన్ విద్రోహులరెండు పటాలాలు భారతభూభాగంలో ప్రవేశించుటకు ఉద్యమించాయని ముందుగానే భారతదళాలకు సమాచారము అందినది. పాకిస్తాన్ ఈ నిమిత్తమే ఆ ప్రాంతంలో సమితి పరిశీలకులసంఘం లేకుండాచేసింది. భారత సైనికులు రెండుకొండలపై మొత్తం మూడు పాక్ స్థావరాలను ఆక్రమించుకొని ఈ పాక్ దుండగీళ్ళ ఆటకట్టించారు, ఒక స్థావరంవద్ద పాక్ సైనికులు ఎనిమిది మందిమిచంపివేసి 12రైఫిళ్ళను మూడు లైట్ మెషిన్‌గన్‌లు ఒక రాకెట్ లాంచర్‌ను పట్టుకొన్నారు. మరో స్థావరాన్ని స్వాధీనం చేసుకోవడంలో భారతసైనికులు ముగ్గురు పాకిస్తాన్ సోల్జర్లు ఒక పఠాన్ కూలీని పట్టుకున్నారు. వాళ్లు 81 ఎం.ఎం, మోర్టార్లు వాళ్లు 80 బ్రౌనింగ్స్ ఒక 50 బ్రౌనింగ్ చాలా మందుగుండు సామగ్రి లభించింది.

గడచిన 24 గంటలలో జమ్మూ-కాశ్మీర్ ఏ విభాగములందుకూడా పాక్ విద్రోహులతో చెప్పదగిన ఘర్షణలు జరుగలేదు. పూంచ్ విభాగంలో ఆగస్టు 28న ఒకదుండగీడు పట్టుబడినాడు. మోర్టార్ విభాగంలో పాక్ విద్రోహులతో చిన్నపాటి పోరాటం జరిగినది. దీనిలో ఒక పాక్‌దుండగుని పట్టుకోవడంజరిగింది. కొన్ని ఆయుధాలు మందుగుండుసామగ్రి పట్టుపడినవి. యుద్ధవిరమణ రేఖవెంట అన్ని విభాగాలలో నేడు కాల్పులు సాగుతూనే వున్నాయి. ఆగస్టు 25-26 తేదీ రాత్రి పాక్ సైనికులు ఒక భారతీయ స్థావరంపై దాడిచేయగా తిప్పికొట్టడంజరిగింది.

20వేల మంది కార్మికుల సమ్మె:

కాశ్మీరు పరిణామాల దృష్ట్యా విరమణ

హైదరాబాద్, ఆగస్టు 26

యావద్రాష్ట్రములోను విద్యుచ్ఛక్తి శాఖకు చెందిన కార్మికులు నగరములోని వాటర్ వర్క్సు కార్మికులు, సీతానగరము పబ్లిక్ వర్క్సు వర్కుషాపు కార్మికులు మొత్తము 20 వేల పైబడిన కార్మిక బలము రేపటినుండి ప్రారంభించ తలపెట్టిన సమ్మె కాశ్మీరులో చెలరేగిన పరిస్థితుల దృష్ట్యా విరమించబడింది.

ఆంధ్ర ప్రావిన్షియల్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ యూనియను, హిందూ మజ్దూర్ సభ నిర్వహణలో ఉన్న విద్యుచ్ఛక్తి, వాటర్ వర్క్సు, పి.డబ్ల్యు.డి. వర్క్షాపుల నిబ్బందుల యూనియన్ల ప్రతినిధులతోకూడా సంయుక్త సమ్మె సంఘం నేటి ఉదయం సమావేశమై కాశ్మీర్‌లో పరిణామాల దృష్ట్యా సమ్మె తలంపును విరమించుకున్నారు. ఈ సమ్మె నోటీసును ఈ యూనియనులు పంపినప్పుడు కూడా కచ్ సరిహద్దు సమస్యా పరిణామాలు కాశ్మీర్ సమస్య తీవ్రరూపంలోనే ఉన్నవి. రామగుండంలో పనిచేస్తున్న విద్యుచ్ఛక్తి కార్మికులుకూడా ఐ.ఎన్.టి.సి. నాయకత్వాన ఇదే నిర్ణయం నేడు గైకొన్నారు.

కరువు భత్యంలో 80శాతం మూలవేతనంలో కలిపి చేయాలనీ, నిర్ణీతమైన వెనుకటి తేదీనుండి అదనపు కరువు భత్యాన్నిచ్చాలనీ, మూడేళ్ళ సర్వీసున్న శాశ్వాతిక కార్మికులను శాశ్వత పరచాలనీ డిమాండ్లతో వీరు సమ్మె చేయ తలపెట్టారు. అయినా నేడు సమ్మె నాయకులు సమావేశమై యుద్ధవిరమణ రేఖవెంట కాశ్మీర్‌లో సంభవిస్తున్న పరిణామాలు, సంభవించనున్న పరిణామాలు తుణ్ణముగా పరిశీలించి సమ్మె ఇప్పుడు తగదని నిర్ధారణకు వచ్చారు. సరిహద్దులలో ప్రస్తుతపు అలజడులు తీవ్రత తగ్గేవరకూ సమ్మె వాయిదా వేయాలని నిర్ణయించారు. డిమాండ్లపట్ల కార్మికుల గట్టి పట్టుదలను గమనించి ప్రభుత్వము

రూ. 30 లక్షలకుపైగా కష్టము అధికారులకు స్వాధీనం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

1965 జూలై మాసంలో దేశంలో కస్టమ్సుశాఖ అధికారులు రూ. 80,50,000ల మొత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది. గత సంవత్సరం జులైలోవారురూ.20 లక్షలమొత్తము మాత్రమే స్వాధీన పరచుకున్నారు. 1965 జులైలో సుమారు రూ. 15 లక్షలు అంతర్జాతీయ రేటు ప్రకారము విలువచేసే బంగారం స్వాధీనం చేసుకొన్నారు. గత సంవత్సరం జులైలో రూ. 5లక్షలు విలువ చేసే బంగారము మాత్రమే పట్టు పడ్డది,

18 కేసులకు సంబంధించి కోర్టులో తీర్పులు చెప్పడం జరిగింది. నేరం చేసినట్టు ఋజువయిన వారికి కఠినకారాశిక్ష, జుల్మానా విధించడం జరిగింది.

వాటిని ఆమోదించగలదనే ఆశాభావాన్ని సమ్మె నాయకులు వ్యక్తం చేశారు.

రామగుండం కార్మికుల ప్రతినిధి వర్గము నేడు ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డిని కలిసి తమ డిమాండ్లను వివరించగా ప్రస్తుత పరిస్థితులలో బళ్ళకా, పారిశ్రామిక ప్రశాంతి పోషణ అవసరమని ముఖ్యమంత్రి ప్రస్తావించి డిమాండ్లను పరిశీలిస్తానని హామీ ఇచ్చారనీ కాశ్మీర్ పరిణామాల దృష్ట్యా సమ్మె వాయిదా వేశామనీ ఐ.ఎన్.టి.యు.సి. నాయకుడు శ్రీ టి. వెంకటస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కార్మిక కంట్రాక్టు నిర్మాణ వ్యవహారాల సహకార సంఘాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 26

కార్మిక సహకార సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించీ, ఈ సంఘాలు ఇంతవరకు సాధించిన అభివృద్ధిని గురించీ, ముందుముందుఇటువంటి సంఘాలను అధిక సంఖ్యలో నెలకొల్పడానికి గల అవకాశాలను గురించీ చర్చించేందుకుగాను ఈనెల 29,30,31 వ తేదీలలో చండీగర్‌లో అధ్యయన శిబిరం ఒకటి ఏర్పాటు చేస్తున్నారు. ఇతర అనేక విషయాలతోపాటు కార్మిక సహకార సంఘాల అభివృద్ధి కృషిలో పంచాయతీ రాజ్, సహకార సంస్థలు నిర్వహిస్తున్న పాత్ర, చతుర్థ పంచవర్ష ప్రణాళికలో ఇందుకు సంబంధించిన కార్యక్రమాలను గురించీ ఈ సందర్భంగా చర్చలు జరుగుతాయి తదనంతరం సెప్టెంబరు 1 వ తేదీన కార్మిక కంట్రాక్టు, నిర్మాణవ్యవహారాల సహకార సంఘాలజాతీయసలహా మండలి సమావేశం జరుగుతుంది,

దేశంలో ఆంధ్ర ప్రదేశ్‌తో సహా చాలా రాష్ట్రాలలో కార్మిక సహకార సంఘాలు గణనీయమయిన కృషి చేశాయి.

ప్రధాని విజ్ఞప్తికి ఫతేసింగ్ నిరాకరణ

అమృత్‌సర్, ఆగస్టు 26

అకాలీదళ అధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ పంజాబీసుబా ఉద్యమం విషయమై తన కార్యక్రమాన్ని గురించి పునరాలోచించేది లేదని నిన్న ప్రకటించాడు. రెండుదినాల క్రితం ప్రధాని శ్రీ శాస్త్రి కావించిన విజ్ఞప్తి నాయన తోసిపుచ్చాడు.

అకాలీదళ కార్యవర్గ అత్యవసర సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. ఈసమావేశం అనంతరం ఫతేసింగ్ తన ప్రకటన విడుదల చేశాడు.

పంజాబీసుబా సమస్యపై చర్చలకు అవకాశాలన్నీ నిరోధించినది తానుకాదనీ ప్రధానియేనని ఫతేసింగ్ ఆరోపించాడు తమ డిమాండును గురించి ఇంకా పరిశీలనకు ప్రభుత్వానికి వ్యవధి ఇవ్వబడిందని ఈసమయంలో ప్రభుత్వము తన విధానం సవరించుకోవచ్చునని ఫతేసింగ్ అన్నాడు. భాషాప్రాతిపదికపై పంజాబీసుబాకు ప్రభుత్వము అంగీకరించలేదు, కాగా ఇకపై చర్చలకు అవకాశాలే లేవు అన్నాడు.

కాశ్మీరు సమస్య 18 సంవత్సరాల బట్టి ఉంటున్నదే కాబట్టి దానికి పంజాబీసుబా సమస్యకూ ముడిపెట్టడము పనికిరాదని కూడా సంత్ ఫతేసింగ్ తెలిపాడు. పంజాబీసుబా డిమాండు రాజ్యాంగబద్ధమూ, మతతత్వ రహితమూనని కూడా అతడన్నాడు.

తారాసింగ్ రాక

పశ్చిమ పాకిస్థాన్‌లోని నాన్‌కనా సాహెబ్ గురుద్వారాను సందర్శించుకొని మాస్టర్ తారాసింగ్ కూడా నిన్ననే అమృత్‌సర్ చేరాడు. దారిలో ఆయన లాహోర్‌లోని డేరాసాహెబ్ గురుద్వారాను కూడా దర్శించాడు. తన ఒక్కరోజు పాకిస్థాన్ యాత్రలోను తాను పాక్ రాజకీయ నాయకులెవ్వరినీ కలువలేదనీ పాకిస్థానీ ప్రజలు తనకిచ్చిన స్వాగతానికి సంతసిస్తున్నాననీ ఉభయదేశాల ప్రజలు శాంతి సౌహృదస్యాలతో జీవించాలని ఆశాంక్షిస్తున్నాననీ మాస్టర్ తారాసింగ్ తెలిపాడు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికకు నిర్దేశించిన వ్యయం

సమకూర్చుకొనే సత్తాగలదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26

నాలుగవ ప్రణాళికవ్యయాన్ని రు. 8,500 కోటుగా నిర్ణయించడాన్ని ప్రధాని లాల్ బహాదుర్‌శాస్త్రి నేడు సమర్థించారు.

ఈ ప్రణాళికకయి అవసరమైన ధనాన్ని స్వదేశంలోను విదేశాలనుండి సమకూర్చు సత్తాగలదని తమవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు

అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో తోడ్పాటు కల్పించుకొని పైవిధంగా ప్రధాని తెలిపారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంప్రదింపుల జరిపి నమీదట తగినంత ద్రవ్యాన్ని సమకూర్చవచ్చునని తేలినదని కేంద్రం తగినంతగా వనరుల సమకూర్చగలదని శ్రీశాస్త్రి అభిప్రాయపడినారు. ప్రణాళికా అమలుకయి వనరుల సమీకరణ స్థితిని సదా సమీక్షిస్తూ ఉండి ఎప్పటికప్పుడు అవసరమైన నిర్ణయాలు తీసుకొనగలమన్నారు.

కొత్త వనరుల వెదకాలని కొత్త పన్నుల వేయకతప్పదని ప్రభుత్వరంగములోని హెచ్చుపెట్టుబడి ధనాన్ని సేకరించాలని ప్రధాని సూచించారు.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేక్షకులు పోగుపడుచున్నారు

వెండితెరపై ఒకేచిత్రంలో పూర్తి మహాభారతగాథను చిత్రీకరణచేయబడిన మహత్తర మహోజ్వల అసమాన పౌరాణిక చిత్రం

ఎ. జి. ఫిల్మ్స్:

మహాభారత్

(ఈస్ట్‌మన్ కలర్)

A.G. FILMS

Mahabharat



PRODUCED BY A.A.NADIADWALA | DIRECTED BY BABUBHAI MISTRY | MUSIC CHITRAGUPT

తా: ప్రదీప్‌కుమార్, పద్మిని, దారాసింగ్, అభిభట్టాచార్య, మన్‌హర్ దేశాయ్, శివారి, సప్రు, అరవింద్, రాజ్‌ప్రకాష్, జీవన్, రాజ్‌కుమార్, మారుతి, టైగర్ జోగీందర్ సింగ్, జానీవిస్కీ, అనూప్‌కుమార్.

దర్శకత్వం: బాబూభాయ్‌మిస్త్రీ | సంగీతం: చిత్రగుప్త | పాటలు: భరత్ వ్యాస్

అశోక్ హైదరాబాద్ — ప్రతిరోజు 4 ఆటలు: 11-15, 2-45, 6-15, 9-30

అలంకార్ సికిందరాబాద్ — ప్రతిరోజు 4 ఆటలు: 11-30, 3-00, 6-15, 9-30

నిరాశకు దక్క ముందుగా మీ సీట్లు రిజర్వుచేసుకోండి

మరియు రీగల్ — వరంగల్

—విజయా రిలీజ్

నేడే బ్రహ్మాండమైన విడుదల

కవ్వించి, నవ్వించే వింతకాలుడు: దిలీప్ కుమార్

వినోదాన్నిచ్చే యువరాణి: వైజయంతిమాల

1965 ఫిలిమ్ అవార్డ్ గెలుచుకొన్నవారు. శ్రావ్యమైన పాటలు వినోదంతో నేడు మీరు స్వర్గధామాన్ని అలంకరించెదరు

ఎస్. ముఖర్జీస్ ప్రొడక్షన్స్: లీడర్ (టెక్నికలర్ & ఫిల్మాలయా సోప్)

తారాగణం: జయంత్, నజీర్ హుసేన్, మెర్లిన్, మోతీలాల్.

నిర్మాత: ఎస్. ముఖర్జి | దర్శకత్వం: రామ్ ముఖర్జి | సంగీతం: నౌషాద్

నౌరంగ్ & కమల్ & అజంతా — హైదరాబాద్ — సికింద్రాబాద్

ప్రేక్షకులు ఆటల సమయములలోని మార్పును గమనించండి: ప్రతిరోజు 4 ఆటలు: 11.00, 2.30, 6.00, 9.30.

మనోహర్ — సికింద్రాబాద్

ప్రేక్షకులు ఆటల సమయములలోని మార్పును గమనించండి: ఆటలు: 10.30. 2.00, 5.30, 9.00

ఆశాభంగము చెందకుండుటకై ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి.

మొదటివారమంతా నౌరంగ్ మరియు కమల్‌లో ప్రతిరోజు 4 ఆటలు:

మరియు ప్రకాష్ - గుల్బర్గా | హబీబ్ - బాంబే | విజై - లాతూర్

2 వారములవరకు కాంప్లిమెంటరీలు రద్దుచేయబడినవి.

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

హైద్రాబాద్, వరంగల్ పిలుపు

మీ బాధల నివారణ కొరకు

కవి రాజ పండిత్ దుర్గాదత్త శర్మ

వైద్య వాచస్పతి

సంప్రదించండి:

గుండెఱుపు, వరముల బలహీనత, అజీర్ణ వ్యాధులు, నెత్తురు చెడిపోవుట, బోదకాళ్లు, బుడ్డలు, ఉబ్బసము, హిస్టీరియా, అతి మూత్ర వ్యాధి, మొలలు మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు.

హైదరాబాదు నందు సెప్టెంబర్ 1 వ తేది సా॥ 4-00 నుండి 7-80 గం॥ వరకు. సెప్టెంబర్ 2 వ తేది: ఉ॥ 7-80 నుండి 1-00 గం॥ సా॥ 4-00 నుండి 7-80 వరకు తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్ (ఫోన్: 85591)

వరంగల్ సెప్టెంబర్ 3 వ తేది: ఉ॥ 7-80 నుండి సా॥ 4-00 గం॥ వరకు హోటల్ స్టార్ లాడ్జింగ్, లాడ్జింగ్, రైల్వే స్టేషన్‌రోడ్. (ఫోన్: 212)

పై సమయముల గమనించి వారి సలహా పొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణం చేయుదురు

KALPA PHARMACY
Navratna Chowk,
JULLUNDUR CITY,
(East Punjab)

ప్రతిభావంతమైన మంచి కృషికి ప్రోత్సాహం

రాష్ట్ర ప్రభుత్వంచే అడ్వాన్సు ఇంక్రిమెంట్లు, నగదు బహుమతులు

హైదరాబాదు, ఆగస్టు 26

ప్రతిభావంతమైన చక్కటి కృషికి గాను బహుమతులు, అడ్వాన్సు ఇంక్రిమెంట్లు మొదలయిన వాటి రూపంలో ప్రభుత్వోద్యోగులకు ప్రోత్సాహాన్ని కలిగించే పథకము ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ దిగువ పేర్కొన్న బహుమతులను ప్రకటించింది:

జాతీయ ఆత్యయిక పరిస్థితిని అరికట్టవడానికిగాను వీరోచిత రాష్ట్రానికి రోడ్డు రోలర్లను తీసుకువెళ్ళిన 88 డైనమోలకు, 84 క్లీనర్లకు వారు అత్యంత క్లిష్ట సమయంలో, బహుకష్టాలకు ఓర్చి, చిక్కులతో కూడిన ప్రాంతంలో చేసిన సేవను, విధి నిర్వహణను గుర్తిస్తూ ఒక్కొక్కరికి రెండేసి అడ్వాన్సు యింక్రిమెంట్లు.

పోలీసు ట్రాన్స్‌పోర్టు అరవై శేషన్‌లోనూ, పోలీసు ట్రాన్స్‌పోర్టు వర్క్‌షాపులోనూ కొత్త పద్ధతులను కనిపెట్టి శాలాన్ని, డబ్బునూ అధిక వ్యయానికి లోనుగానీయకుండా చేసినందుకు పోలీసు యినస్పెక్టర్ జనరల్ కార్యాలయంలోని పోలీసు ట్రాన్స్‌పోర్టు అధికారి శ్రీ విద్యాసాగర్‌కు ఒక అడ్వాన్సు యింక్రిమెంటు.

ప్రతిభావంతమైన అపరాధ పరిశోధక కృషికిగాను సి.ఐ.డి క్రైం బ్రాంచిలోని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. రామచంద్రన్‌కు రెండు అడ్వాన్స్ యింక్రిమెంట్లు.

రెవిన్యూ ఆదాయంలోని అవతవకలను కనుగొని ప్రత్యేక శ్రద్ధతో తమ విధులను నిర్వహించినందుకుగాను రిజైర్ అయిన జిల్లా రిజిస్ట్రార్ శ్రీ యస్. కృష్ణమూర్తికి రూ. 800లు, సబ్ రిజిస్ట్రార్ శ్రీ ఎ నరసింహంకు రూ. 120లు రొక్కం బహుమానం.

విధి నిర్వహణను నిస్వార్థతతో నెరవేర్చి, ఎన్నికల తర్వాత ప్రభుత్వ ఎన్నికల సరంజామాను భద్రపరచిన గుడిసెకు అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో ప్రదర్శించిన ధైర్యసాహసాలకుగాను రుద్రవరం బ్లాకులోని విస్తరణ శాఖాధికారి (పశు పోషణ శాఖ) శ్రీ వి. సి. వెంకటేశుకు రూ. 250ల రొక్కం బహుమతి.

ఆడిట్ అభ్యంతరాలను త్వరితగతిని పరిష్కరించడంలో చొరవను ప్రదర్శించి మున్ముందు జాగులేకుండా కార్యనిర్వహణ జరగడానికి మార్గాలకు యేర్పరచినందుకుగాను పశు పోషణ శాఖ డైరెక్టర్ కార్యాలయంలోని అకౌంట్సు అధికారు శ్రీ ఎ. ఎస్. హేలుకు రూ. 500ల రొక్కం బహుమానం.

కర్నూలులోని ప్రభుత్వ ప్రెస్‌లో పెద్ద మొత్తంలో నిల్వ ఉన్న ఫారాల విషయం త్వరితగతిని పరిష్కరించినందుకుగాను ప్రింటింగ్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. యస్. రామస్వామికి రూ. 500లు రొక్కం బహుమానముగా యిస్తారు.

చాంద్ర విశ్వావసు సం॥
చాంద్ర భాద్రపద శుద్ధ పాడ్యమి రా 8-49 పూర్వ ఫల్గుని రా 8-8 పవ 12.53 మొ: 2-19 వరకు
[శాలివాహనశకము: 5-8-1887]
27-8-1965 శుక్రవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

27 ఆగస్టు 1965 శుక్రవారం

ఐక్యరాజ్యసమితి మౌనం

—o—

కాశ్మీరు పరిస్థితులు అతి వేగంగా మారిపోవుచున్నవి. వేల సంఖ్యలో సాయుధులైన పాకిస్తానీ దుండగులు యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించి భారత భూభాగములోనికి చొచ్చుకొని రావడము ప్రారంభించి పదిహేను రోజులయినది. పాకిస్తాన్ పాలకులు యీ కవ్వింపు చర్యలను నిగ్రహముతో తట్టుకొని, పాకిస్తానీ సాయుధ దుండగులను యేరిపార వేయడానికి, యుద్ధ విరమణ రేఖను దాటి భారత భూభాగములోనికి చొచ్చుకొని వచ్చుచున్న పాకిస్తాన్ దుండగులను సరిహద్దులోనే నిలిపివేయడానికి భారత ప్రభుత్వము పటిష్టమైన చర్యలను తీసుకొంటున్నది. యుద్ధ విరమణ రేఖ అతిక్రమణలను ఆపడానికి అవసరమయినచో భారత సేనలు యుద్ధ విరమణ రేఖను దాటి పోగలవని, యెదురుదాడి చేయగలవని రెండు రోజుల క్రిందట లోకసభలో రక్షణ శాఖామంత్రి ప్రకటించినారు. రక్షణ శాఖామంత్రి యీ ప్రకటన చేసి వయిరుపది నాలుగు గంటల కాలములోనే భారత సేనలు యుద్ధవిరమణ రేఖను దాటి పాకిస్తాన్ అధీనములోనున్న కాశ్మీరు ప్రాంతములో రెండు స్థావరాలను కైలుకొల్పినవి; యీ విషయాన్ని మొన్న రక్షణ శాఖామంత్రి లోకసభలో వెల్లడించినారు. పాకిస్తాన్ పాలకుల యుద్ధోన్మాదము, పాకిస్తాన్ దుండగుల సరిహద్దు అతిక్రమణలు చాల తీవ్ర స్వరూపములు ధరించి మిక్కిలి ప్రమాదకరముగా పరిణమించినందు చేతనే భారత సేనలు యుద్ధవిరమణ రేఖను దాటవలసి వచ్చినది.

కాశ్మీరు యుద్ధవిరమణ రేఖ మీద యింత జరుగుచున్నప్పటికిని యిప్పటివరకు ఐక్యరాజ్య సమితి నోరు విప్పలేదు. కాశ్మీరు పరిస్థితిని గురించి తాను తీసుకొనదలచిన చర్యలను గూర్చి రెండు రోజుల క్రిందట ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి మిస్టర్ ఉథాంట్ చేసిన ప్రకటన భారత దేశానికి యేమాత్రము సంతృప్తి కలిగించదు. కాశ్మీరులోని ఐక్యరాజ్య సమితి ప్రధాన సైనిక పరిశీలకుడు జనరల్ నిమ్మో పంపిన వివరాలవలన యుద్ధవిరమణ రేఖ ఉల్లంఘించబడుచున్నట్లు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి తెలిసినదట; యుద్ధ విరమణ రేఖ అతిక్రమణలను ఆపడానికి తాను ప్రయత్నించుచున్నట్లు మిస్టర్ ఉథాంట్ తన ప్రకటనలో వెల్లడించినాడు. అయితే కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించుచున్నది యెవరు అనే విషయాన్ని జనరల్ నిమ్మో స్పష్టంగా తెలుపకపోవడము, మిస్టర్ ఉథాంట్ గూడా నిజాన్ని బయటికి చాటడానికి ప్రయత్నించకపోవడము విచిత్రముగా నున్నది. వేల సంఖ్యలో సాయుధులైన పాకిస్తాన్ దుండగులు యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించి భారత భూభాగములోనికి చొచ్చుకొనరావడము రహస్యమైన సంగతి కాదు; యీ యథార్థాన్ని జనరల్ నిమ్మో, మిస్టర్ ఉథాంట్ గమనించక పోవడము భారత దేశానికి అన్యాయము చేయడమే కాగలదు.

కాశ్మీరు పరిస్థితి తీవ్రముగాను, శాంతికి భంగకరముగాను ఉన్నట్లు మిస్టర్ ఉథాంట్ ప్రకటించినారు, అయితే కేవలము ప్రకటనలవలన లాభము లేదు. కాశ్మీరు పరిస్థితి తీవ్రముగా తయారు కావడానికి, శాంతికి భంగకరమైన సంఘటనలు జరుగడానికి కారకులు యెవరు అను అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి ఐక్యరాజ్య సమితి సభ్యాన్ని చాటవలసియున్నది. పదిహేడు సంవత్సరాల క్రిందట ఐక్యరాజ్య సమితి పాకిస్తాన్‌ను దురాక్రమణదారుగా గుర్తించినది; ఐక్యరాజ్యసమితి అధ్వర్యములో కుదిరిన యుద్ధవిరమణ రేఖను భగ్నపరచి తిరిగి యీ రోజు పాకిస్తాన్ పెద్దయెత్తు దురాక్రమణకు పూనుకొన్నది; అడుగడుగునా పాకిస్తాన్ ఐక్యరాజ్య సమితిని ధిక్కరించి అవమానించుచున్నది. అయినప్పటికిని ఐక్యరాజ్యసమితి మాత్రము భారత దేశాన్ని, పాకిస్తాన్‌ను ఒకే స్థాయిలో నిలుపుచున్నది. కాశ్మీరు విషయములో నిజాన్ని చాటడానికి, అన్యాయాన్ని ఖండించడానికి ఐక్యరాజ్యసమితి మొదటి నుండి వెనుకముందు లాడుచున్నది; యిదే వైఖరి యిప్పుడు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి మాటలలోను, చేతలలోను కనుపించుచున్నది. మౌనాన్ని విడిచిపెట్టి ఐక్యరాజ్య సమితి పాకిస్తాన్ దురాక్రమణతత్వాన్ని ఖండించినప్పుడే ఐక్యరాజ్య సమితి ఆశయాలు సార్థకము కాగలవు.

విద్యార్థుల వ్యాసరచన లేఖా చిత్రరచన

సమాచార కేంద్రం నిర్వహించిన పోటీ ఫలితాలు

హైదరాబాద్ ఆగస్టు 26

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా హైదరాబాదులోని సమాచార పౌరసంబంధాల శాఖ జిల్లాకు రాష్ట్ర సమాచార కేంద్రంవారు 1965 ఆగస్టు 10వ తేదీన కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీని ఆగస్టు 16వ తేదీన పాఠశాల విద్యార్థులు 12 సం.లోపు వయసువారికి లేఖారచన చిత్రలేఖ పోటీలను నిర్వహించింది, ఆ పోటీఫలితాలు యీ దిగువ ప్రకటించబడినవి,

ఇంగ్లీషు వ్యాసరచన సయ్యద్ ఇమాతిజుద్దిన్ ఇంజనీరింగు కళాశాల ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాదు-ప్రథమ బహుమతి ఆర్. శ్రీ చక్రధరరావు నిజాంకళాశాల డిగ్రీ సెక్షన్ ద్వితీయ బహుమతి.

తెలుగు వ్యాసరచన డి శ్యాంసుందర్ అర్ట్సు అండ్ సైన్సు కళాశాల ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాదు-ప్రథమ బహుమతి బి గిరిజా శంకర్ రావు లా కళాశాల డిగ్రీ సెక్షన్ ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాదు-ద్వితీయ బహుమతి.

ఉర్దూ వ్యాసరచన హుస్సేన్ అలీ అహమదు లా కళాశాల (సాయంకాల కళాశాల) హైదరాబాదు- ప్రథమ బహుమతి. సయ్యద్ ఇమాతిజుద్దిన్ ఇంజనీరింగు కళాశాల ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాదు- ద్వితీయ బహుమతి.

హిందీ వ్యాసరచన హరిశంకరు త్రిపాఠి ప్రభుత్వ టెక్నికల్ కళాశాల హైదరాబాదు-ప్రథమబహుమతి.

అన్నపూర్ణ సప్లయర్ హిందీ ఆర్ట్సు కాలేజి హైదరాబాదు-ద్వితీయ బహుమతి,

ఇంగ్లీషు లేఖారచన గీతాపిళ్ళై సెంట్ ఆన్సాన్ హైస్కూలు నిజాంబాదు ప్రథమబహుమతి.

యామ్మినుపా సెంట్ ఆన్సాన్ హైస్కూలు నిజాంబాదు ద్వితీయ బహుమతి.

తెలుగు లేఖరచన ఎన్. అన్వార్ అహమ్మదు నిష్ఫుల్క ప్రభాత్ హిందీ తెలుగు ప్రాథమిక పాఠశాల కైరతాబాదు హైదరాబాదు ప్రథమ బహుమతి.

ఎం. ఇందిర ప్రభుత్వ మల్టీపర్పసు హైస్కూల్ నాంపల్లి హైదరాబాదు ద్వితీయ బహుమతి

హిందీ లేఖారచన :-చైతన్యదేవాయ్ మహబూబ్ కళాశాల మల్టీపర్పసు హయ్యర్ సెకండరీ పాఠశాల సికింద్రాబాద్-ప్రథమ బహుమతి నందకుమార్ లాలుగిర్జి గోస్వామి మల్టీపర్పసు పాఠశాల బేగంబజారు హైదరాబాదు-ద్వితీయ బహుమతి.

ఉర్దూ లేఖారచన బహదు బహుమ ప్రభుత్వ బాలికల మల్టీపర్పసు హైస్కూలు నాంపల్లి హైదరాబాదు-ప్రథమబహుమతి.

నుజత్ ఇగ్బాలు ప్రభుత్వ బాలికల మల్టీపర్పసు హైస్కూలు నాంపల్లి హైదరాబాదు ద్వితీయ బహుమతి.

చిత్ర లేఖనంపాటర్ కలర్ పి.ఆర్. శి. ఆపా శ్రీ బన్సీలాలు బాలికా విద్యాలయ బేగంబజార్ హైదరాబాదు-ప్రథమ బహుమతి శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ డైమండ్ జూబ్లీ పబ్లిక్ స్కూలు హైదరాబాదు- ద్వితీయ బహుమతి

చిత్రలేఖనం- కోయాన్సు రష్మి మెహ్రా, విద్యారణ్య బాలబాలికల పాఠశాల, గ్రీన్ గేట్స్ సైఫాబాద్ -ప్రథమ బహుమతి జి.సత్యరూపరాణి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, గోషామహలు, హైదరాబాదు ద్వితీయ బహుమతి.

—....—

శ్రీనగర్ నుండి మృదులాభారభాయి బహిష్కరణ

శ్రీనగర్, ఆగస్టు 26

కాశ్మీరీ శాంతి భద్రతలకు విరుద్ధముగా పరిణమిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున కుమారి మృదులా భారభాయిని శ్రీనగర్ విడిచి వెళ్ళవలసిందిగా ఆదేశించారు

పోలీసు అధికారులు నిన్న ఈ ఆదేశంతో నోటీసు నామెకు అందజేశారు.

పాకిస్తానీ సాయుధ దుడగుల ప్రవేశము ప్రారంభమైనప్పటినుండి మృదులా భారభాయి కాశ్మీర్‌లోనే ఉంటూ అబ్దుల్లా అనుకూల వర్గాల కార్యకర్తలతో సమాలోచనలు సాగిస్తున్నది.

—×—

శ్రీ బిజూ పట్నాయక్ జకార్తా ప్రయాణం

బొంబాయి, ఆగస్టు 26

ఒరిస్సా కాంగ్రెసు నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్ ఇండోనేషియా విమాన సంస్థకు చెందిన "గరుడ" విమానంలో ఈ ఉదయం బొంబాయి నుండి నైరుతి జకార్తా వెళ్లారు.

శ్రీ పట్నాయక్ ఇండోనేషియాలో 10 దినాలుంటారు. ఆయన ప్రెసిడెంటు సుకర్నోను ఇతర ఇండోనేషియా నాయకుల్ని కలిసి మాట్లాడుతారట అక్కడి కొన్ని పారిశ్రామిక ప్రాజెక్టుల్ని కూడా ఆయన సందర్శిస్తారు.

నెల్లో మూడుకోట్ల రూపాయలు తగ్గినదనీ, రానున్న నెల్లో ఈ తరుగు భర్తీ కాగలదని ఆయనచెప్పారు రంగు రంగు లుంగీల ఎగుమతి మద్రాసు నుంచి ఎక్కువకాగలదనీ, వర్తమాన సంవత్సరంలో చేనేతవస్త్రాల ఎగుమతి రూ 12 కోట్లకు పెరిగి రికార్డుస్థాయి నమోదుకాగలదనీ, తుస్సార్ పట్టు వస్త్రాల ఎగుమతి సమీక్షా కాలములో, 1.6 కోట్ల రూపాయలకు పెరిగిందన్నారు.

శ్రీ మద్భగవద్గీతకు సరికొత్త వ్యాఖ్య

శ్రీ సహజానంద రచన, ప్రా॥ వెంకటరంగయ్య ఆవిష్కరణ

హైదరాబాద్ ఆగస్టు 26

ఆచార్య మామిడి పూడి వెంకటరంగయ్య "శ్రీమత్ భగవద్గీత" అను గీతావ్యాఖ్యాన గ్రంథాన్ని శ్రీకృష్ణాష్టమి రోజున రవీంద్ర భారతిలో జరిగిన ఒక సాహిత్య సదస్సువందు ఆవిష్కరించారు. శ్రీ వేలూరి సహజానంద ఈ గ్రంథమును రచించారు. సదస్సుకు ప్రో॥ కె. గోకక్ అధ్యక్షతన వహించారు.

ఆచార్య వెంకటరంగయ్య ఈ సందర్భమున గ్రంథంలోని ఉత్తమ విలువలను ప్రశంసిస్తూ శ్రీ సహజానంద రచించిన ఈ వ్యాఖ్య భగవద్గీతకు గల వ్యాఖ్యలన్నింటికి పరాకాష్ఠ వంటిదనీ కొత్త పంథాతో సమాజ పృక్పథం ప్రధానంగా వ్యక్తీకరిస్తూ ఆయనదీన్ని రచించారని తెలిపారు. గీతా ప్రాముఖ్యాన్ని గూర్చి మాట్లాడుతూ శ్రీ వెంకటరంగయ్య భారత స్వాతంత్ర్య పోరాటంలో గీత చాల ప్రముఖ పాత్ర వహించినదనీ బాలగంగాధర తిలక్ గాంధి మొదలగు నాయకులకు ఇది స్ఫూర్తి ప్రదమైనదని అన్నారు.

అంతకు పూర్వం శ్రీ సహజానంద తన గ్రంథాన్ని పరిచయపరస్తూ భగవంతుడు వ్యక్తిలోనే కాక వ్యక్తికీ వ్యక్తికీ మధ్య కూడా సాక్షాత్కరిస్తాడని తెలియజేశారు. ప్రపంచము నాశనము కాదని అది వికసిస్తూ ఉంటుందని ప్రతివ్యక్తి భగవంతుని కనుగొను ప్రయత్నములో సమాజ వికాసమునకు అనుగుణ్యంగా నడుచుకోవలెననికూడా ఆయన తెలియపరిచారు.

శ్రీ సర్వా శేషయ్య ఉపన్యసిస్తూ ప్రతివ్యక్తి దేహము, హృదయము ఒకటుకుచేత్రమనీ దైవందిన జీవితములో ధర్మ లక్షణాలు సాగించలేక అధర్మ లక్షణాలు అరికట్టలేక తికమక పడే ముముక్షువు లేక సాధకుడు ఈనాడు మనకు కనిపిస్తాడనీ అన్నారు.

డా॥ దివాకర్ల వేంకటావధాని గ్రంథ విలువలను గూర్చి ప్రశంసిస్తూ ఈ గ్రంథములో శ్రీ సహజానంద కొత్త మార్గము అవలంబించాడని అన్నారు.

ప్రొ॥ గోకక్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనంతట తాను ముక్తి పొందుట ఏమంత ఉత్తమ మార్గము కానీ ఈ లోపభూయిష్టమయిన ప్రపంచములో దైవమును ప్రతిష్ఠ చవలె సీ, వ్యక్తులను ఒక్కొక్కరిని దగ్గరచేర్చి ఈ సమాజ సంపూర్ణ వికాసమునకు పాటుపడవలెనని సూచించడమే ఈ గ్రంథ సారాంశమనీ అన్నారు ఈ నాటికీ గీతా వేదాంతం ఎంతో అవసరమని అన్నారు.

భారతీయుల వేదాంతం తన చుట్టు ప్రక్కలనున్న ప్రతి వ్యక్తిలో దైవత్వమునే చూచును కాని రాతిసత్వములో కూడుకున్న చెడును చూడదు అని శ్రీ మండమూరి సత్యనారాయణ (శ్రీ వాత్సవ) అన్నారు.

డా॥ అడపారామకృష్ణరావు స్వాగతము తెలుపగా, శ్రీ అమరేంద్ర వందన సమర్పణ చేశారు.

దస్తూర్ అండ్ కంపెనీ

స్వాధీనపరుచుకొనే ప్రతిపాదన విరమణ

న్యూఢిల్లీ, ఆగస్టు 26

ఉక్కు వ్యవహారాల సలహా నిపుణుల ప్రయోజనాల సంస్థ దస్తూర్ అండ్ సన్స్‌ను స్వాధీనం చేసుకొనే అధికారాన్ని ప్రభుత్వం వదులుకున్నట్లు నేడు రాజ్యసభలో కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు తమ మెజార్టీ వాటాల్ని ప్రభుత్వ పరం చేయజాలమనీ ప్రభుత్వాధీనంలోకి వస్తే తమ స్వతంత్ర నిర్వహణ విధానము సాగించజాలమనీ ఆ సంస్థ తెలిపిందట.

యుద్ధ విరమణ రేఖను పాకిస్తానే ధ్వంస పరిచింది

కాగా దుండగుల ఏరివేతకై మనం ము:దుకు సాగామని సాదిఖ్ వివరణ

శ్రీనగరు, ఆగస్టు 26

కాశ్మీర్‌లోని యుద్ధవిరమణ రేఖను పాకిస్తాన్ ధ్వంసము చేసింది. కనుక ఆ రేఖనుదాటి భారత సైన్యాలు స్థావరాలు ఏర్పరచు కొనకతప్పలేదని కాశ్మీరు ముఖ్యమంత్రి జి.యం.సాదిక్ అన్నారు.

నగరంలో నిన్న పౌరకమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఈ విషయాన్ని చెప్పారు కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ పలుమార్లు ఉల్లంఘించిందని చెబుతూ పాకిస్తానీదు దగుల అక్రమ ప్రవేశాన్ని నిరోధించుటకే మనం కాల్పుల విరమణ రేఖను దాటవలసి వచ్చిందన్నారు.

ఇంతవరకూ మనం నీయరక్షణా వ్యూహంతోనే పరిచేస్తున్నామని ఇక మీదట పాకిస్తానీదుండగుల తరిమివేత జరుగుతుందని సాదిక్ స్పష్టంచేశారు. పాకిస్తానీ దుండగుల ఏరివేతకు పథకం తయారయిందని కూడా వీరు చెప్పారు. ఈ కార్యక్రమములో మన రక్షణదళాలకు సంపూర్ణ సహకారాన్ని అందివ్వుమని ప్రజలకు వీరు విజ్ఞప్తి చేశారు.

అక్రమిత కాశ్మీర్‌లో కల్లోలం

కాల్పుల విరమణ రేఖను మన సైన్యాలు దాటటముతో అక్రమిత కాశ్మీరులో అలజడి ప్రారంభమైనట్లు తెలియవస్తున్నది. కాల్పుల విరమణ రేఖాప్రాంత గ్రామాల ప్రజలను దేశాంతర్భాగంలోనికి తరలించే ఏర్పాట్లను పాకిస్తాన్ చేసింది.

దేశభద్రత దృష్ట్యా పాలనా ఏర్పాట్లు

పాకిస్తానీదు దగుల అక్రమప్రవేశం వల్ల ఏర్పడిన నూతన పరిస్థితులలో దేశభద్రతదృష్ట్యా పరిపాలన చక్కగా జరుగుటకు వీలుగా కాశ్మీరు లోయలోని శ్రీనగరు, బరముల, అనంతనాగ్ జిల్లాలను 13 భాగాలుగా విభజించి, ఒక్క భాగానికి అధిపతిగా ఒక్కొక్కనల్ డివిజనల్ మేజిస్ట్రేటును నియమించారు. ఇలాంటి మార్పులే జమ్మురాష్ట్రంలో కూడా జరిగాయి.

పశ్చిమ ఆసియాలోని మన రాయబారులు

పశ్చిమాసియాలోని మన రాయబారులు, ఆయా ప్రభుత్వాల అధికార్లను తరచూ కలుసుకొంటూ కాశ్మీరుపరిణామాలను ఎప్పటికప్పుడు వారికి నివేదిస్తున్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కరింపబడలేనంత పెద్ద సమస్యగాదని, భారత, పాకిస్తాన్ దేశాలు కొంత సామరస్య ధోరణిని ప్రదర్శిస్తే సమస్యాపరిష్కారం అవుతుందని "అల్ అస్ఫర్" అనే అరబ్బీ పత్రిక సంపాదకీయ వ్యాఖ్యలో వ్రాసింది వైరూట్‌లోని పలు పత్రికలు. పాకిస్తానీయుల అక్రమ ప్రవేశాన్ని విమర్శించాయి.

ఫ్రాంక్ ప్రకటనం, ఉథాంటుల సమాలోచనలు

ఐక్యరాజ్యసమితిలో భారత, పాకిస్తాన్ వ్యవహారాలు చూస్తున్న అధికారి ఫ్రాంక్ ప్రకటనంలో ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న సమాలోచనలు జరిపారు.

ఫ్రాంక్ ప్రకటనం ఈ పదవిలో తొలుత 1957వ సంవత్సరంలో నియమితులయినారు. నియామకాన్నిగాని కాశ్మీరుపై భద్రతా సమితి నిర్వర్తించిన కార్యాలనుగాని, భారతదేశం ఆమోదించటంలేదు.

లోగడ రెండుసార్లు ప్రకటనం భారతప్రభుత్వ సమితి ఉద్యోగిగా కాక వ్యక్తిగా వీరితో వ్యవహరించ అంగీకరించింది. కాని 1958తర్వాత ఇందుకు కూడా మన ప్రభుత్వం అంగీకరించ నిరాకరించింది.

1958లో ప్రకటనం తయారుచేసిన నివేదికను భారతదేశము అంగీకరించలేదు. ఈ రిపోర్టును సరిదిద్ది దాన్ని భద్రతాసమితికి సమర్పించుమని పాకిస్తాన్ ఒత్తిడి తెచ్చింది. కాని ఐక్యరాజ్యసమితి కార్యదర్శి వర్గం కొంత అంగీకజ్ఞానాన్ని ప్రదర్శించటము వల్ల ఇది సాధ్యపడ్డాలలేదు.

కాల్పులవిరమణ రేఖాప్రాంతంలో శాంతిని నెలకొల్పటమే తమ ఉద్దేశ్యమని నిన్న ఉథాంట్ స్పష్టంచేశారు. కాని అది ప్రకటనం సంబంధించిన పని కాదని ఇచ్చట పరిశీలకులు భావిస్తున్నారు.

1970కి ఇండియా-రష్యా వాణిజ్యం రెట్టింపు

మాస్కో, ఆగస్టు 26

1970 నాటికి భారత సోవియట్ దేశాల వాణిజ్యం రెట్టింపు కావడానికి అనువుగా వాణిజ్య సమాలోచనల

కాల్పుల రేఖ అధిగమనానికి బ్రిటిష్ ప్రభుత్వ ఆమోదం?

లండన్, ఆగస్టు 26

కాల్పుల విరమణ రేఖను అధిగమించి పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్‌లో రెండు చోట్ల స్థావరాలను ఏర్పరచిన భారత సైనిక చర్యను ఇచ్చటి ప్రభుత్వ వర్గాల వారు సానుభూతితో కాకపోవడం అర్థం చేసుకొన్నారు.

భారత ప్రధాని మొన్న చేసిన ప్రకటన, ఈ చర్యకు దారి తీస్తుందని ఈ వర్గాలవారు ముందే ఊహించారు.

భారత ప్రభుత్వ చర్యలను దుయ్యబట్టే అవకాశంకొరకు ఎదురుచూసే బ్రిటిష్ పత్రికలు, భారత ప్రధాని ప్రకటనపై వ్యాఖ్యానించ లేదు. దీనిని బట్టి పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానాలవల్ల గత్యంతరం లేక భారత ప్రభుత్వం ఇట్టి చర్యలకు పూనుకొనవలసివస్తున్నదని ప్రభుత్వ వర్గాలు అర్థం చేసుకొన్నట్లు భావించబడుతున్నది.

కాశ్మీరులో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీ దుండగులను ఎంత త్వరగా మట్టుపెడితే అంత త్వరగా ప్రత్యక్ష యుద్ధ ప్రమాదం తప్పిపోతుందన్న భావాన్ని బ్రిటిష్ ప్రభుత్వోద్యోగులు భారతీయ పరిశీలకులతోడి వ్యక్తిగత సంభాషణలో వెలిబుచ్చుతున్నట్లు కూడా తెలియవస్తున్నది.

—....—

ఆదాయంపన్ను బకాయిలు

ఒక్కఏడాదిలో 191 కోట్లు తగ్గుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 26

1964 సంవత్సరము మార్చి 31 నాటికి ఆదాయపుపన్నురీత్యా రావలసిన బకాయిలు 277.46కోట్లరూపాయలుఉంది. ఈసంవత్సరం మార్చి 31 బకాయిలు వసూలు చేయడము వల్ల నైతేనేమి, కొన్ని కేసుల పరిష్కారమువల్ల నైతేనేమి ఈ బకాయిలు 86.80 కోట్ల రూపాయలు తగ్గిపోయింది.

లోక్‌సభలో ఈ విషయం వెల్లడిచేస్తూ ఆర్థిక డిప్యూటీమంత్రి శ్రీ రామేశ్వర్ సాహు ఇంకనూ మిగిలియున్న బకాయిలలో చాలభాగము వసూలు చేయుటకు వీలుకాని కాకిలు కేసులు జరుగుతూఉండే వడ్డులు, అప్పీళ్ళలోని వడ్డులు పునర్విచారణలకు సంబంధించినవడ్డులు ఒకే మొత్తమునకు రెండు దఫాలు వసూలేసి మినహాయింపు కావలసిన వడ్డులుగా ఉండవచ్చునని వివరించారు.

....

పాకిస్తాన్‌కు తగినట్లే బుద్ధి చెప్తాం

సింధు నదీజలాల కమీషన్ సమావేశం వ్యవహారంపై డాక్టరు కె ఎల్. రావు

న్యూఢిల్లీ, ఆగస్టు 26

సింధు నదీజలాల కమీషన్ సమావేశము మే 21న కరాచీలో జరుగాల్సి ఉన్నప్పుడు భారత ప్రతినిధివర్గము ఆ సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్ళబోగా పాకిస్తాన్ అధికారులు వారిని పోనియక అటకాయించి తిప్పి పంపించి వేశారు. కమీషన్ సమావేశము తుపారి ఢిల్లీలో జరుగాల్సి ఉంది. అప్పుడు వచ్చే పాకిస్తాన్ ప్రతినిధివర్గం పట్ల కూడా భారతాధికారులు అదేవర్తనతో వ్యవహరించగలరు అని నేడు లోకసభలో ఇరిగేషన్ మంత్రి డా॥ కె. ఎల్. రావు తెలియజేశారు.

సింధు నదీజలాల కమీషన్ సమావేశాలు వరుసబెట్టిగా పాకిస్తాన్‌లోను ఇండియాలోను జరుగాల్సి ఉన్నాయి

భారత ప్రతినిధివర్గానికి అన్ని తరహాల అనుమతి ప్రకారం విసాలు ఉన్న వ్యక్తికి కరాచీ సమావేశానికి రోడ్డు మీదుగా (లాహోర్ మీదుగా) వెళ్లడానికి పాకిస్తాన్ అనుమతి నిరాకరించింది. దీనిపై పాకిస్తాన్‌కు నిరసన పత్రము పంపినా ఇంతవరకూ జవాబు కూడా లేదు.

తొలిదశ పూర్తిఅయినట్లు భారత వాణిజ్య ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ డి.ఎస్ జోషి నిన్న ఇక్కడవున్నారు.

శ్రీ జోషి నిన్నటి భారతదేశానికి వెళ్లిపోయారు. మరో బృందాన్ని సోవియట్ అవసరాలకు తగిన ఎగుమతుల్ని భారతదేశం జరుపగలదనీ కాగా వాణిజ్యము రెట్టింపు అవుతుందనీ శ్రీ జోషి అన్నారు.

కమ్యూనిస్టుపార్టీలో విభేదాలే లేవట

వివిధాంశాల అమలును గురించి భిన్నాభిప్రాయాలున్నట్లు శ్రీరాజేశ్వరరావు

న్యూఢిల్లీ, ఆగస్టు 26

సిద్ధాంత పరముగాగాని, కార్యక్రమ విషయములోగాని, రాజకీయ తీర్మానాన్ని గురించిగాని పార్టీలో ఎట్టి విభేదాలూ లేవని భారత (మిత వాద) కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చండ రాజేశ్వరరావు ప్రకటించారు.

పార్టీ జాతీయమండలిలో సుదీర్ఘ చర్చలు జరిగిన విషయమై ప్రశ్నించగా ఆయన సిద్ధాంతము, కార్యక్రమము రాజకీయ తీర్మానాల అమలును గురించి మాత్రమే భిన్నాభిప్రాయాలు వెల్లడించబడ్డాయన్నారు.

ఈ దృష్ట్యా జాతీయ మండలిలో మార్పులు జరుగుతాయా అన్న ప్రశ్నకు శ్రీ రాజేశ్వరరావు అవసరమైతే జరుగుతాయన్నారు.

కమీషనర్ కార్యాలయం,
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,
(ఇంజనీరింగ్ శాఖ)

ప్రకటన

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (హైదరాబాద్ డివిజన్) కంట్రాక్టర్లకు

1. సాల్వెన్సీ సర్టిఫికెట్
2. ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్
3. ఇరాకముందే యిచ్చియున్నట్టి రిజిస్ట్రేషన్ లెటర్ కాపీ (8) రోజులలోపు పంపవలసినదిగా 1965 మార్చిలో తెల్యజేయబడినది. అయితే యింతవరకు కొంతమంది అట్టివాటిని అందజేయియుండలేదు. అట్టివారు కార్పొరేషన్ కంట్రాక్టర్లుగా తీసివేయబడుదురని తెల్పనైనది. అయినప్పటికి వారికి ఇంకా (8) రోజులు గడువు యివ్వబడినది. అప్పటికిని పంపని యెడల హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రిజిష్టర్డు కంట్రాక్టర్ల జాబితానుండి వారిపేర్లు తొలగించబడును.

(సం) కమీషనర్, ఎం. సి. కౌన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ, హైదరాబాద్

వెటరినరీ కాంపౌండర్ల కోర్సు

ఆంధ్రప్రదేశ్ యొక్క తెలంగాణ ప్రాంతీయ అభ్యర్థుల విషయములో వెటరినరీ కాంపౌండర్స్ కోర్సుకు దరఖాస్తులు స్వీకరించే ఆఖరు తేదీని 31-8-1965 వరకు పొడిగించబడినది. దిగువ నుదాహరించిన పత్రికలు వాటి ఎదురుగా పేర్కొన్న తేదీలలో ఇవ్వబడినట్టి ఈ శాఖ ప్రకటనలో ఇవ్వబడినట్టి నిబంధనల తృప్తిపరచు ఉద్దేశ్యంగల అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్ణీత నమూనాలోని పూర్తి వివరములతో 31-8-1965 సాయం 5-00 గం. లోపున నిజామాబాద్, నల్గొండలలోని సంబంధించిన రీజనల్ అసిస్టెంట్ డైరక్టరుకు పంపించవలెను.

ప్రచురించిన పత్రిక	ప్రచురణ తేదీ
ఇండియన్ ఎక్స్‌ప్రెస్	15-6-65, 16-6-65
ఆంధ్రపత్రిక	15-6-65
ఆంధ్రభూమి	17-6-65
ఆంధ్రజనత	17-6-65
ఆంధ్రజ్యోతి	15-6-65
మిలాప్ డైలీ	18-6-65
రెహనుమాయె తక్కర్	15-6-65
నియాసత్ డైలీ	18-6-65

(సం) పి. ప్రభాకరరావు
డైరెక్టర్

వెండితెరపై ఒకేచిత్రంలో పూర్తి
మహత్తర మహోజ్జ్వల

ప్రకటన

హజాసింగ్‌బోర్డుచే నిర్మించబడిన దిగువమల్లీలు కిరాయపద్ధతులపై కేటాయించుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

మల్లీల నెంబర్	ప్రదేశం	నెలవారి కిరాయ
12	చార్‌మినార్, హైదరాబాద్ (పరాషాకేఫ్‌కు అనుకొని యున్నవి)	నెలకు రు. 10/-
1	రెజిమెంటల్ బజార్, సికింద్రాబాద్	,, రు. 80/-
1	హైదర్‌బస్తీ, సికింద్రాబాద్	,, రు. 20/-

కేటాయింపుదారులచే వ్రాసియివ్వబడునట్టి ప్రాప్తు అగ్రిమెంటుతో దరఖాస్తుఫారములు చైర్మన్ ఆంధ్రప్రదేశ్ హజాసింగ్‌బోర్డు, బర్కత్‌పుర, హైదరాబాద్ నుండి ప్రతికి రు. 1-02 చెల్లించి 10-9-65 లోపు పొందవచ్చును. చార్‌మినార్ వద్ద మల్లీకి రు. 10/- సికింద్రాబాద్‌లోని రెజిమెంటల్ బజార్, హైదర్‌బస్తీలలోని మల్లీలకు రు. 80/- ధరావతు పైకం చెల్లించి అట్టిచలాన్‌ను దరఖాస్తుఫారంతో అతవరచి గెజిటెడ్ ఆఫీసర్ ఎమ్.ఎల్.ఎ;ఎమ్.ఎల్.సి. లేక ఎం.పి చే సర్టిఫై చేయించి 14-9-1965లోపు బర్కత్‌పురాలోని హజాసింగ్ బోర్డు కార్యాలయములో అందజేయవలెను. చైర్మన్‌చే అధికారముగల అధికారిచే మల్లీలు కేటాయించబడును. మల్లీ కేటాయించబడిన వ్యక్తి నిర్ణీతమైన మామూలు విషయముల పాటించుచు కేటాయించిన తేదీనుండి 10 రోజులలోపు మల్లీ స్వాధీనపరచుకోవలెను. లేనియెడల చెల్లించిన ధరావతుపైకం హజాసింగ్ బోర్డు ఫండుకు స్వాధీనపరుచబడును. ఇతర విషయములలో మల్లీ స్వాధీనపరుచుకొన్నప్పుడు ఆ నెల అద్దాన్ని కిరాయకిద సర్దుబాటు చేయబడును.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
ఆంధ్రప్రదేశ్ హజాసింగ్‌బోర్డు,
హైదరాబాద్.

(మాసినిమా ప్రతినిధి)

అన్నపూర్ణా వారి "ఆత్మగౌరవం" ప్రారంభం

"డా॥ చక్రవర్తి" చిత్రానికి అఖిల భారత ప్రాంతీయ భాషా చిత్రాల్లో రజత పతకాన్ని, రాష్ట్రపతి ప్రభుత్వ స్వర్ణనందిని గెలుచుకున్న అన్నపూర్ణా సంస్థ తమ "ఆత్మగౌరవం" చిత్రాన్ని ఆగస్టు 21న శ్రీసారథీస్ మూడో ఫ్లోరులో ప్రారంభించింది ఈ నెలాఖరు వరకూ సాగే ఈ తొలి షెడ్యూలులో మూడో వంతు చిత్రం పూర్తి అవుతుంది. ఈ షెడ్యూలులో మూడు సెట్ల మీద పని పూర్తి అవుతుంది. మొదటి రెండు దినాలూ శ్రీ అక్కినేని నాగేశ్వరరావుతో చిత్రీకరణ జరిగింది. ఆ తరువాత అల్లురామలింగయ్య రేలంగి, సూర్యకాంతం లాంటి దృశ్యాల్లో పాల్గొన్నారు. తెడాపురం జమీందారు వరహాలు గారి భవనం సెట్ల మీద ఈ దృశ్యాల చిత్రీకరణను యువ దర్శకుడు శ్రీ విశ్వనాథ్ నిర్వహించారు. తర్వాత మరో సెట్ మీద నాగేశ్వరరావు, కాంచన, మరి కొందరు ఆడపిల్లల బృందంతో కొన్ని దృశ్యాలు తీశారు. ఆపిమ్మట మొదటి ఫ్లోరులో వేసిన ఇంకో సెట్టు మీద నాగేశ్వరరావు, కాంచన రాజశ్రీ, రమణారెడ్డి మున్నగువారు పాల్గొన్నారు. వచ్చే నెలలో మద్రాసు పరిసరాల్లో ఔట్‌డోర్ పని వేళాలు చిత్రీకరించబడ గలవని తెలుస్తున్నది. హాస్యాన్ని, అంతః కరణల్ని కలియగలిపి తీసిన ఈ చిత్ర కథలో తెడాపురం జమీందారు వరహాలుగా రేలంగి, ఆయన పి. ఏగా అల్లురామలింగయ్య, భార్య సంతానంగా సూర్యకాంతం, చిన్నపాటిస్నేహితుడు భజగోవిందంగా రమణారెడ్డి నటిస్తున్నారు. మాతనంగా శ్రీ కమిడిపాటి రాధాకృష్ణ ఈ చిత్రానికి సంభాషణలు కూర్చి సినీరంగానికి పరిచయమవుతున్నారు. శ్రీ అదుర్తికి అసోసియేట్‌గా పని చేసిన శ్రీ విశ్వనాథ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మునుపు స్టేజి, సినీ నటుడుగా పని చేసిన శ్రీ జి ఎస్. స్వామి ఈ చిత్రానికి అసోసియేట్ దర్శకుడుగా ఉంటున్నారు.

ఈ 11వ చిత్రాన్ని అన్నపూర్ణా వారు అతి నిరాండంబరంగా ప్రారంభించారు. కాని ఈ చిత్రం కాలూకు పాటలు కొన్ని రికార్డయిన పండగ్యార్యాన్ని, ఆంధ్ర ప్రభుత్వం ఉత్తమ చిత్ర బహుమతి నందుకోబోతున్న నందర్శాన్ని పురస్కరించుకొని నిర్మాత శ్రీ డి. మధుసూదనరావు ఆగస్టు 9న మద్రాసులో విందుచేశారు. దీనికి రాష్ట్రార్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి కూడా హాజరైనారు. కొత్త చిత్రానికి సంగీతం శ్రీ రాజేశ్వరరావు కూర్చారు. అర్థు శ్రీ జి. వి. సుబ్బారావు, కెమెరా సెల్వరాజ్, డిసెంబరుకు చిత్రం పూర్తి చేసి సంక్రాంతికి విడుదల చేయాలని నిర్మాత శ్రీ మధుసూదనరావు తలపెట్టారు.

భక్తపోతన వివరాలు

భారత్ ఫిలింస్ వారు యువ దర్శకుడు శ్రీ జి. రామినీడు దర్శకత్వాన నిర్మించదలిచిన "భక్తపోతన" చిత్రం వివరాలు మరి కొన్ని తెలిశాయి. సెప్టెంబరులో దీని షూటింగ్ ప్రారంభం కాగలదు. పోతనగా గుమ్మడి, శ్రీనాథుడుగా ఎస్. వి. రంగారావు, పోతన సతీమణిగా అంజలి, సర్వజ్ఞ సింగభూపాలుడుగా బాలయ్య, పోతన కుమారుడుగా హరనాథ్ నటిస్తారు. పోతన విరచించినట్లు సాహిత్య స్థిరమైన భోగినీ దండకపు మూలస్ఫూర్తి అయిన సింగభూపాలాస్థాన నర్తకి భోగినిగా కుమారి జయశ్రీ, శ్రీనాథుని అధినాథునిగా చేసుకొన్న రసిక దేవతానిగా పద్మిని కూడా నిర్ధారించబడ్డారు. జయశ్రీకి రెండు నృత్యాలు, పద్మినికి మూడు నృత్యాలు ఉంటాయట. వసంతి పోతన కోడలుపాత్ర ధరిస్తుందని తెలుస్తున్నది. రచన సినియర్ సముద్రాల, కెమెరా సి నాగేశ్వరరావు, సంగీతం ఎస్. రాజేశ్వరరావు, నిర్మాత శ్రీ టి. విశ్వేశ్వరరావు.

కొత్త తెలుగు చిత్రాలు

ప్రముఖ దర్శక నిర్మాత, ఛాయాగ్రాహకుడు చిత్రం ప్రొడక్షన్స్ అధిపతి అగు శ్రీ బి ఎస్. రంగా శ్రీఅక్కినేని నాగేశ్వరరావు చారుదత్తుడుగా హైదరాబాద్‌లో "వసంతసేన" చిత్రం నిర్మాణం తలపెట్టారు. బహుశా ఈ చిత్రం రంగుల్లో తయారుకావచ్చునని కుంటున్నారు.

వెళ్ళాడదముళ్లో పూర్తయిన "ప్రేమించిచూడు" దర్శకత్వ అనంతరభాగంగా "వెళ్ళాడిచూడు" అను పూర్తిహాస్యచిత్రాన్ని శ్రీ పి.పుల్లయ్య పద్మశ్రీ పిక్చర్స్‌కుగాను "ప్రేమించిచూడు" యూనిట్‌తో కాలరలో నిర్మించతలపెట్టారు. దీనికి కూడ రచన శ్రీ ముళ్ళపూడి.

దర్శక నిర్మాత శ్రీ తిలక్ అనుపమా ఫ్యాక్టరీ కింద హైదరాబాదులో శ్రీ సారథీస్‌లో అక్కినేనితో ఒకచిత్రం తీస్తారు. అక్కినేని ఉన్న భాగాలు మాత్రం హైదరాబాదులోను, మిగిలిన చిత్రమంతా మద్రాసులోను శ్రీ తిలక్ తీయదలిచినట్లు తెలుస్తున్నది.

వీలున్నన్ని చిత్రాల్లో నటించాలని నిర్ణయం తీసుకొన్నాక శ్రీ నాగేశ్వరరావు ఎ ఎల్.ఎస్ ప్రొడక్షన్స్ ఎ వి యం.ప్రొడక్షన్స్ డి వి ఎస్ ప్రొడక్షన్స్ చిత్రాల్లో కూడా నటించ తలపెట్టినట్లు తెలుస్తున్నది. చందమామా ఫిలింసు వారిచిత్రంలో శ్రీ ఎస్ భావనారాయణ తీసే మరో జానపదంలోను కూడా ఆయన నటిస్తారట ఇప్పుడు శ్రీ నాగేశ్వరరావు పదినుహే చిత్రాలవరకూ అంగీకరించినట్లు వినికిడి.

భరణీ పిక్చర్స్ సంస్థ సెప్టెంబరులో తమ కొత్తచిత్రాన్ని ప్రారంభిస్తుంది, రచన డి.వి.నరసరాజు బెంగాలీ మూలంతో తయారయ్యే దీనిలో భానుమతి ప్రధాన పాత్ర పోషిస్తారు. దర్శకుడు పి.రామకృష్ణ.

రేఖామురళీఆర్ట్స్ వారు శ్రీ హేమాంబరధరరావుదర్శకత్వాన 'కోటీశ్వరుడు' అనే పూర్తిహాస్య చిత్రం తీస్తారు రేలంగి, పద్మనాభం జంట కనిపించే ఈ చిత్రం రచన శ్రీ ఆదుర్తి వరసింహమూర్తి ఈ సంస్థ తరపున ఎన్.టి రామారావు, సావిత్రి, పద్మనాభం నటించే మరోసాంఘికం "మాభూమి'కి శ్రీపాలగుమ్మి పద్మరాజు రచన చేస్తున్నారు.

ముళ్ళపూడి రచనతో కృష్ణ, రామ్మోహన్, సుకన్య సంధ్యారాణి, వేంకటేశ్వరరావు, పుష్పకుమారి బృందంతో 'బాబూమూవీస్ వారు 'కన్నె మనసులు'ను ఆంధ్రప్రదేశులో నవరస భరిత చిత్రంగా తయారు చేయడానికి శ్రీ ఆదుర్తి దర్శకత్వాన వచ్చేనెలలో ప్రారంభిస్తారు.

నేపథ్య గాయకుల సన్మానం

సినీ నేపథ్య గాయకులు శ్రీ పిఠాపురం నాగేశ్వరరావు శ్రీ మాధవపెద్ది సత్యం, శ్రీమతి కె. రాణి గుంటూరు ఫిలింఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన మునిసిపల్ కౌన్సిలరు శ్రీ బెల్లాకుల కోటేశ్వరరావు అధ్యక్షతన ఇటీవల జరిగిన సభలో అభినందన పూర్వకంగా సన్మానింపబడ్డారు శ్రీ గుండు కృష్ణమూర్తి అతిథులను పరిచయము చేశారు. శ్రీ గుడివాడ పుల్లారావు అభినందన పత్రము చదివారు. శ్రీ బూర్గుల రామమూర్తి డా॥ కె సుబ్రమణ్యం ఉపన్యసించారు.

ఉచితరీతిన అతిథులు సన్మానానికి కృతజ్ఞతను తెలియజేయుచూ నేపథ్య గాయకులుగా ప్రొత్తవారు రావలెననియు, వారు ముందుగా సుశిక్షితులుగావలెనని చెప్పారు. కులగోత్రాల చిత్రములోని పాటలను శ్రీ నాగేశ్వరరావు శ్రీ సత్యం శ్రీమతి రాణి హిందీ పాటలను వినిపించారు. కార్యదర్శి డా॥ విద్యనాథ్ వందన సమర్పణగావించారు. శ్రీ ఆర్. వి. యస్. సుబ్బారావు అల్పాహార విందు చేశారు.

జూనియర్ కళాకారుల నిధి

సినీరంగంలో రకరకాల కారణాల వల్ల ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యే కళాకారులు, చెక్కిపియన్ల సహాయార్థం-హాలీవుడ్‌లో ఉన్న ఒక సంస్థ నమూనాను అనుసరించి-కళాకారులు తమ ఆదాయములో కొంతభాగము విరాళంగా ఇస్తూ సర్దుబాటుచేయ తలపెట్టబడిన నిధికి శ్రీ అక్కినేని నాగేశ్వరరావు 10వేలు, శ్రీ ఎన్. వి రంగారావు 5వేలు, శ్రీమతి భానుమతి 2వేలు, శ్రీమతి కాంచనమాల 2వేలు, శ్రీ ఎస్. వి రంగారావు 5వేలు, శ్రీమతి జమున 2వేలు, శ్రీమతి కుమారి వాసంతి 2వేలు వెయ్యి రూపాయలు చొప్పున ఖూరివిరాళాలు ప్రకటించారు. ఈనిధికై ఒక ట్రస్టు ఏర్పాటు చెయ్యబడుతున్నది.

బీవీ అవుర్ మఖన్

సంగీత దర్శక నిర్మాత శ్రీ హేమంత కుమార్ గీతాంజలి ఫ్యాన్సర్ ప్రొడక్షన్ అధ్వర్యాన "బీవీ అవుర్ మఖన్" అను సంపూర్ణ హాస్య చిత్రము నిర్మించ నిర్ణయించారు ఈనాటి పట్టణవాసవాతావరణముపై వ్యంగ్య వ్యాఖ్యానముగా ఉండగల ఈ చిత్రానికి సచిన్ భౌమిక్ స్క్రీన్‌ప్లే తయారు చేశారు. దీనికి శ్రీ హృషీకేశ్ ముఖర్జీ దర్శకత్వము వహిస్తారు. విశ్వజిత్, మెహమూద్, కల్పన, షమ్మి, సంగీతము హేమ కుమార్.

'నీలాకాశ్' పూర్తి

కిరణ్ ప్రొడక్షన్స్ తుస్టుమన్‌కలర్ చిత్రము "నీలాకాశ్" నిర్మాణము పూర్తి అయింది. "అకాశదూత్" అను కార వెలి విమానముతో శ్రీంతాక్షత్ విమానాశ్రయములో ఆఖరు షాట్లు తీశారు దీనికి ముందు దర్శకుడు శ్రీ రాజేంద్ర భాటియా బొంబాయినుండి తెల్లాంవరకు ప్రత్యేక విమానం అద్దకు తీసుకొని కొన్ని ప్రత్యేక దృశ్యాలు చిత్రీకరించారు. వైనాశత్రుమూకలు దిగువనుండి ఈ విమానము మీదకు కాల్పులు జరుపడముకూడా ఈదృశ్యాలలో ఒక భాగము తూర్పు సరిహద్దులలో మన సేనలకు ఈ విమానము ఆహారము సప్లయిచేస్తున్నట్లు తీశారు. మిలాసిన్హా కర్ హాస్టేస్‌గా, ధర్మేందర్ పైలట్‌గా, మెహమూద్ నాలిగేటరుగా ఈ చిత్రములో నటించారు.

అధికారభాషాతీర్మానం

లోకసభలో చర్చకు అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 26

అధికార భాషా విధానంపై కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ నందా లోకసభలో ప్రతిపాదించిన తీర్మానాన్ని చర్చించుటకు సభాపతి అంగీకరించారు.

అత్యున్నత హిందీ భాషా జ్ఞానము విధిగా అవసరమైన ఉద్యోగాలకు తప్ప మిగిలిన అఖిల కేంద్ర ప్రభుత్వోద్యోగాలకు నియమించబడే వారికి హిందీభాషా జ్ఞానం విధిగా ఉండాలనే నియమము లేదని, కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ వారి అభిప్రాయాన్ని తెలుసుకొన్న తర్వాత, కేంద్రప్రభుత్వోద్యోగార్హతల నిర్ణయానికి జరిపే పరీక్షలు, ప్రాంతీయ భాషలలోనే జరుగుతాయని, ఈతీర్మానంలో పేర్కొనబడింది. హిందీవిస్తృత ప్రచారానికి, అభివృద్ధికి, హిందీతో పాటు, పదమూడు ప్రధానప్రాంతీయ భాషల అభివృద్ధి సమన్వయానికి, త్రిభాషా సూత్రాలన్నీ చక్కగా అమలు జరుపుటకు తగిన చర్యలు తీసికోవాలని కూడా ఈ తీర్మానములో పొందుపరచబడింది

అనిసుల్ గుర్బా అనాథశరణాలయం

హైదరాబాదు, ఆగస్టు 26

నాంపల్లిలో "అనిసుల్ గుర్బా అనాథ శరణాలయాన్ని నిన్నసాయంకాలం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి దంపతులు దర్శించారు. ఈ అనాథశరణాలయాన్ని ప్రభుత్వ సహాయముతో స్థానిక పరోపకార పరాయణులు నడుపుతున్నారు. శరణాలయం అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ బనారసీలాల్ గుప్తా ముఖ్యమంత్రి దంపతులకు శరణాలయ విభాగాలన్నీ చూపించారు. శ్రీ మతి రాఘవమ్మ అక్కడి అనాథలకు బట్టలు, మిఠాయిలు పంచారు.

ముఖ్యమంత్రి శరణాలయములో జరుగు కార్యక్రమమును చూచిముగ్ధుడయి శరణాలయం చక్కగా నడుచుటకు తగు చర్యలు తీసికొంటానని చెప్పారు.



హైదరాబాద్-ఎ

శనివారం ఆగస్టు 28

105.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా,7-15 పాటలు, 7-30 ఎం. వెంకటరావు: వీణ, 7-45 సుగంధసంగీత్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 విజయవాడ వలె.

11-45 మాధ్యమిక పాఠశాలలకు. (ఉర్దూ).

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం అనుబంధాలు సీరియల్ నాటిక 1 వ భాగం, విజ్ఞానవీథి: నక్షత్రపట్టు పర్యటనము, 1-00 తరుణ భారతి, 1-30 చిత్రవధ్ సే, 1-50 తె-వా, 2-00 సుగంధసంగీత్, 2-10 ఉ-వా, 2-20 చమన్ పహలీ, 3-00 కన్నడ కోరికలకు, 3-15 మరాటీకోరికలకు, 3-30 బాలానందం.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 6-00 పద్యపఠనం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 స్వాంతసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 విశేషాలు, ధరలు, వాతావరణం 7-30 పుస్తకపరిచయము, 7-45 నాటిక, 8-00 సాక్షి కా అమర్ సర్పిష్ట- పానుగంటి పర్సనంగ (హిం.దీ), వి. రాధాకృష్ణమూర్తి, 8-10 సుగంధసంగీత్, 8-20 ప్రసంగం (ఉర్దూ), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-45 లలిత సంగీతం, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము- టి. బృంద, టి. ముక్త (ఢిల్లీ నుండి రిలే), 11-00 అం-వా, 11-05 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

11-45 ఎం. వెంకట రావు: వీణ, 42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-01 ఎం. వెంకటరావు: వీణ, 2-10 లలితసంగీతం, 2-30 జయదేవుని 'గీత గోవిందం' సంగీత నాటిక(సంస్కృతం) 3-30 హైదరాబాద్ ఎ వలె.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా 7-15 హైదరాబాదు ఎ వలె, 8-00 నేతి శ్రీ రామశర్మ, 8-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 జానపద గీయాలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-05 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్-సి

245.9 మీ (1220కిలోసై)

(త్రివిధ భారతి)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6-55 సూక్తిముక్తావళి. 7-00 తె-వా,7-15 సంగీత శిక్షణ, 7-30 పాలవెల్లి, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 విజయవాడ వలె.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 తరుణ భారతి, 1-30 వార్తలు-వ్యాఖ్యలు, 1-40 హిం-వా 1-50 తె-వా.

సా॥5-30 స్థానికప్రకటనలు 5-35 లలిత సంగీతం, 6-00 పద్యపఠనము, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 స్వాంతసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 విశేషాలు, 7-30 పుస్తకపరిచయము 7-45 దెయ్యాలతోట నాటిక రచన: మల్లాది వెంకట కృష్ణశర్మ, 8-00 కల్పలత, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 వాద్యబృందం, 8-55 టాపిక్ ఫర్ టుడే. 9-00 అం-వా, 9-15 ఫోకస్, 9-25 విరామసంగీతం, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము టి. బృంద, టి. ముక్త, 11-00 అం-వా, 11-05 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

వేడే చూడండి

ఎస్. ఆర్. మూవీస్ ప్రెజెంట్:

ప్రమీలార్జునీయం

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, బి. సరోజాదేవి, గిరిజ, రాజశ్రీ, కాంతారావు, పద్మనాభం.

జగత్-సైదాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30

11వ జయప్రదమైన సంయుక్త వారం

పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళీ ఆర్ట్స్:

దేవత (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు. సావిత్రి, పద్మశ్రీ వాగయ్య. నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి (ఝాన్సి ది డాగ్), వంగర.

సాగర్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

—వాడి రిలీజ్

14వ మహత్తరమైన (సోలో) వారం

బసంత్- హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాడి రిలీజ్

13వ సంయుక్త వారం

రాజశ్రీ ప్రొడక్షన్స్:

* దోస్తి *

కృష్ణ గుల్జార్‌హౌజ్, హై॥ — తాజ్‌మహల్ మల్లేపల్లి, హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!

శోభనాచల వారి:

"కీలుగుఱ్ఱం"

సంగీతం: ఘంటసాల

తా॥ ఎ. నాగేశ్వరరావు. అంజలీదేవి, రేలంగి, కనకం.

రాజేశ్వర్- సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

21వ వారం

వాసు మీనన్:

ఖాన్‌దాన్ (ఈస్ట్‌మన్ కలర్)

జమ్‌ఖుద్ మహల్

పర్‌కండిషన్డు, హైదరాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 3-15, 6-30, 9-30

9వ సంయుక్త వారం

రాజనీతి ధురంధరుడుగా, శాస్త్రికవాయకుడుగా, రాజాధిరాజనేతగా
ఈ ఋషులనేలలో విశిష్టజీవితాన్ని గడిపిన కృష్ణభగవానుని చరిత్రలోని కీలక అధ్యాయం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

వీరాభిమన్యు

నిర్మాత: సుందర్‌లాల్ నహాతా-డూండి — దర్శకత్వం: వి. మధుసూదనరావు

సంగీతం: కె. వి. మహాదేవన్

తా॥ ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, కాంచన. జి. వరలక్ష్మి, పద్మనాభం, గీతాంజలి, ఎస్. వరలక్ష్మి.

ప్రభాత్-హైదరాబాద్ — ప్యారడైజ్-సికింద్రాబాద్

ఆటలు: 2-15, 5-45, 9-30 — ఆటలు: 2-15, 6-00, 9-45

మరియు రాజరాజేశ్వరి వరంగల్ — సుందర్ ఖమ్మంమెట్టు — రమేశ్ నిజామాబాద్

భట్నాగర్ టోర్నమెంటు

సి. ఎఫ్. టి. ఆర్ ఐ కి టేబిల్ టెన్నిస్ బిరుదం

హైదరాబాదు: ఆగస్టు 26

ఎస్. యస్. భట్నాగర్ స్మారక టోర్నమెంటు సందర్భంగా ఇక్కడ గత సాయంత్రము జరిగిన టేబిల్ టెన్నిస్ ఫయినల్ మ్యాచులో సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూటు (మైసూరు) విజయం సాధించింది వీరు టెమ్‌షడ్‌పూరులోని నేషనల్ మెటలార్జికల్ లేబొరేటరీ జట్టును 3-0 స్కోరుతో ఓడించారు.. సి. ఎఫ్. టి. ఆర్. ఐ కి చెందిన ఏ కె థివపూర్కర్ పి యస్. వాగ్‌ను 21-7 21-16 స్కోరుతో ఓడించగా వి-రామన్న హెచ్ ఆర్- తిలకన్‌ను 21-18, 21-14 స్కోరుతో ఓడించారు- యస్- విశాకర్ ఆర్- రెడ్డాల్లులు వాగ్. తిలకన్‌లపై విజయం పొందారు. స్కోరు: 21-8, 21-17.

నగరంలో జవాహర్ క్రీడోత్సవాలు

స్థానిక అథ్లెటిక్ ఇన్‌స్టిట్యూటు ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం మైదానంలో ఈనెల 31వ తేదీన జవాహర్ క్రీడోత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ ఉత్సవాలలో అగ్రశ్రేణి అథ్లెట్లు జోగిందర్ సింగ్, బిల్మీర్ సింగ్, తర్లోకసింగ్, దయాల్ సింగ్, గుర్నామ్ సింగ్ అజిత్ సింగ్, సుబ్బయ్య మ- కాసిమ్, బాలరాజ్ ప్రభృతులు బరులో పాల్గొనవచ్చు.

ఈ ఉత్సవాల పట్ల ఆసక్తి వున్నవారు సైన్యపు డైరెక్టర్ శ్రీ వి- సూర్య నారాయణ (6- 3- 624, కంకర్ బాగ్, హైదరాబాదు- 12) ను ఆగస్టు 28వ తేదీలోగా సంప్రదించవచ్చు.

వివేకవర్ధని సాయం కళాశాల గెమ్సు కెప్టెన్‌లు

వివేకవర్ధని సాయం కళాశాల స్పోర్ట్సు కార్యదర్శి శ్రీ కె. క్లెమెంట్ యీ క్రింద పేర్కొన్న వారిని వివిధ ఆటలకు ప్రస్తుత సంవత్సరానికి కెప్టెన్‌లుగా నామినేటు చేశారు.

బాస్కెట్ బాల్: ఏ. ఆర్. ఖాన్, వాలీబాల్: టి- గోపాల్; కబడ్డీ: శివప్రసాద్, షటిల్ బ్యాడ్మింటన్: హీరేందర్ ప్రసాద్, అథ్లెటిక్స్: ఏ. కాసిమ్; ఫుట్‌బాల్: కె పి డేవిడ్, టేబిల్ టెన్నిస్: మనోహర్ ప్రసాద్, బాల్ బ్యాడ్మింటన్: శ్రీరాములు, హాకీ: అంజన్‌కుమార్, చెస్: ఎస్. రామచంద్రరావు కోకో: అభిమన్యం, కేరమ్స్: టి- కృష్ణారావు వెయిట్ లిఫ్టింగ్: వి. ఇ. రావు, బాస్కెట్ బాల్: లక్ష్మీనారాయణ, క్రికెట్: అబుల్ అలీఖాన్, టెన్నిస్ కోచ్: ప్రభాకరరావు.

జూనియర్ ఫుటుబాల్ ఛాంపియన్ షిప్స్

కటక్, ఆగస్టు 26

జాతీయ జూనియర్ ఫుటుబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 27వ తేదీన యిక్కడ బారాబతి స్టేడియంలో ప్రారంభించబడుతున్నట్లు ఒరిస్సా ఫుటుబాల్ సంఘము ప్రకటించింది.

ఈ పోటీలలో కేరళ, ఆంధ్ర, అస్సాం, ఒరిస్సా, పశ్చిమ బెంగాలు, రాజస్థాన్, మైసూరు, మహారాష్ట్ర, ఢిల్లీ, మధ్య ప్రదేశ్, మద్రాసు, పంజాబు జట్లు పాల్గొంటున్నాయి.

ఆంధ్ర ప్రదేశ్ జట్టు

ఈ పోటీలలో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు టెలిఫోన్స్‌కు చెందిన హబీబ్ నాయకత్వం వహించవచ్చని ఈ జట్టులో ఇనాముల్, మ. హుసేన్, బషీర్, శాత్రీ. నిసార్, కరీమ్ బాలిక్. యూసుఫ్, మహమ్మద్, కాసీర్, రత్నం. రసూల్, ఉస్మాన్ ఖాన్ మొయిన్, అక్బర్ ప్రభృతులలో కొందరికి స్థానం లభించవచ్చునని తెలుస్తున్నది.

మద్రాసులో దులీప్ ట్రాఫీ ఫయినల్స్

న్యూఢిల్లీ. ఆగస్టు 25

భారత క్రికెటు కంట్రోలు బోర్డు సర్వసభ్య సమావేశములో తీసుకున్న నిర్ణయం మేరకు దులీప్ ట్రాఫీ ఛాంపియన్‌షిప్ ఫయినల్ మ్యాచు మద్రాసులో జరుగుతుంది. ఈమ్యాచ్ జరిగే తేదీలను తరువాత ప్రకటిస్తారు.

ఉత్తర- దక్షిణ మండలాలకు మధ్య జరిగే పోటీని బెంగ్లూరులో ఏర్పాటు చేస్తారు. పై లభించిన పశ్చిమ మండలం సెమీఫయినల్సులో హైదరాబాదులో దక్షిణమండలంతో కానీ, బొంబాయిలో ఉత్తరమండలంతో కానీ పోటీ చేస్తుంది- మరో సెమీ ఫయినల్ మ్యాచు తూర్పు- పశ్చిమ మండలాలకు మధ్య కలకత్తాలో జరుగుతుంది

దక్షిణమండలం పాఠశాలల క్రికెటు టోర్నమెంటు బెంగుళూరులో జరుగుతుంది-

నవంబర్ 4, 5, 6వ తేదీలలో ఆంధ్ర- కేరళ జట్లకు మధ్య, నవంబర్ 8, 9, 10వ తేదీలలో హైదరాబాదు, మయిసూరు జట్లకు మధ్య పోటీ జరుగుతుంది.

కడపటి పోటీ నవంబర్ 12వ తేదీన ప్రారంభమవుతుంది-

భా. క్రి. కం. బోర్డు

నూతన కార్యవర్గం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

నిన్న ఇక్కడ జరిగిన భారత క్రికెట్ కంట్రోలు బోర్డు వార్షిక సాధారణ సమావేశంలో నూతన సంవత్సరానికి దిగువ విధంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షుడు జోధ్‌పూర్ మహారాజా, ఉపాధ్యక్షులు కె. ఆర్. ఇరానీ, ఏ ఎస్. ఘోష్, పి.ఎస్.రుంగ్టా. రామ్ ప్రకాశ్ మెహ్రా, కె ఎం. రంగనేకర్, కోశాధికారి ఎం.ఎ .చిదంబరం, కార్యదర్శి ఎస్. శ్రీరామన్, సంయుక్త కార్యదర్శి బి.ఎల్. మాథుర్.

సెలక్షన్ కమిటీ సభ్యులు: యం. దత్తారే (అధ్యక్షుడు), లెఫ్టినెంట్ కర్నల్ హెచ్.ఇ.ఆర్. అధికారి, గులాం అహ్మద్, ఎంకె. మంత్రి,

....

ప్రకటనా వ్యయంపై పరిమితి విధింపు

త్వరలో సవరణల ముసాయిదా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26

ఆదాయపుపన్ను చెల్లించేవారు ప్రకటనలకు ఖర్చుచేసే సొమ్ముమీద పరిమితి విధిస్తూ, ప్రకటనలకు ఖర్చు చేసే విధానాన్ని నియమితపరచే రూల్సు ముసాయిదాను త్వరలో ప్రచురించనున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నేడు లోకసభలో వెల్లడించారు. ప్రచురణ తర్వాత, సభ్యులు తమ అభిప్రాయాన్ని ప్రకటించవచ్చునని కూడా శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

1964వ సంవత్సరపు ఆర్థిక చట్టములో ఈనిబంధనావళి రూపొందించే అవకాశం ఉందనిచెబుతూ, ఉపమంత్రి శ్రీ రామేశ్వర్ పాహూ, ఈచట్టము ఎవరికైతే వర్తిస్తుందో వారి సూచనలను ఆహ్వానించేందుకే రూల్సు ముసాయిదా ప్రచురించడం జరుగుతుందని చెప్పారు.

ఉస్మానియా వైద్య కళాశాల విద్యార్థి సంఘం ప్రారంభోత్సవం

అఖిల భారత పోస్టు గ్రాడ్యుయేటు వైద్య కళాశాలగా మార్చబడునని ఆర్థిక మంత్రి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 26

ఉస్మానియా వైద్య కళాశాల విద్యార్థి సంఘం ప్రారంభోత్సవము జరిగినప్పుడు రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి ఈ ఉస్మానియా వైద్య కళాశాల అఖిల భారత పోస్టు గ్రాడ్యుయేట్ వైద్యశాలగా మార్చబడలోకున్న విషయాన్ని వెల్లడి చేశారు.

ప్రస్తుతం ఈ కళాశాల ఉంటున్న భవనం వేంద్రానికి ఇచ్చివేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కూడా ఆయన చెప్పారు. ఈ భవనం 80 లక్షల ఖర్చుతో నిర్మాణమైంది.

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణి శ్రీమతి సుశీలా నయ్యర్ ఇటీవల హైదరాబాద్ వచ్చినప్పుడు ఆమెతో ఈవిషయము చర్చింపబడినదని ప్రధాని శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రికి కూడా తెలిపామని డా॥ చెన్నారెడ్డి అన్నారు.

విద్యార్థులు విశాల దృక్పథముకలిగి ఉండాలనీ సంఘమునకు దేశమునకు సేవచేయవలెననీ మంత్రి ఉద్బోధించారు.

సమయము వచ్చినప్పుడు దేశాన్ని ఎదుర్కొంటున్న ఆర్థిక రక్షణ సమస్యలను ధైర్యముతో ఎదుర్కొనేందుకు విద్యార్థుల్ని ఆయత్తం చేయాలని కూడా శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో వైద్య విభాగమందు వైద్య కళాశాల విద్యార్థులు చేసిన సేవను ఆయన ప్రశంసించారు. ఇట్టి పాశ్చాత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయుటకు విద్యార్థులు పూనుకుంటే తగు ఆర్థిక సహాయము చేయగలనని మంత్రి హామీ ఇచ్చారు.

ఒకవిద్యార్థి పరీక్షలో తప్పినయెడల ఆతనికి విద్యార్థి లోకములో గౌరవ మర్యాదలుండవని కాబట్టి మంచి విద్యార్థి లేక విద్యార్థి నాయకుడని పించుకొనదలచినవాడు పరీక్షలో తప్పకూడదని మంత్రి వ్యక్తపరిచారు.

ఒక విశ్వవిద్యాలయములో ఎం.బి. బి.ఎస్. లో ప్రవేశమునకు బయాలజీ అను సబ్జెక్టులో అధమము 92 శాతము రావలెనన్న విషయమునిని ఆశ్చర్య చకితుడయ్యానని ఇందులో ఏదో పొరబాటు ఉండవలెనని ఆయన అన్నారు.

అంతకు పూర్వము కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నారావు స్వాగతం గింపారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ బి. కె. నాయక్ 40 సంవత్సరాలకు పూర్వం స్థాపింపబడిన ఈ కళాశాల చరిత్రను క్లుప్తముగా వివరీకరించారు.

విద్యార్థి సంఘపు అధ్యక్షుడు శ్రీ రాజారాం హెచ్ బార్ స్వాగతము చెప్పారు.

భా. క్రి. కం. బోర్డు

నూతన కార్యవర్గం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

నిన్న ఇక్కడ జరిగిన భారత క్రికెట్ కంట్రోలు బోర్డు వార్షిక సాధారణ సమావేశంలో నూతన సంవత్సరానికి దిగువ విధంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షుడు జోధ్‌పూర్ మహారాజా, ఉపాధ్యక్షులు కె. ఆర్. ఇరానీ, ఏ ఎస్. ఘోష్, పి.ఎస్.రుంగ్టా. రామ్ ప్రకాశ్ మెహ్రా, కె ఎం. రంగనేకర్, కోశాధికారి ఎం.ఎ .చిదంబరం, కార్యదర్శి ఎస్. శ్రీరామన్, సంయుక్త కార్యదర్శి బి.ఎల్. మాథుర్.

సెలక్షన్ కమిటీ సభ్యులు: యం. దత్తారే (అధ్యక్షుడు), లెఫ్టినెంట్ కర్నల్ హెచ్.ఇ.ఆర్. అధికారి, గులాం అహ్మద్, ఎంకె. మంత్రి,

....

శ్రీ శాస్త్రి మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

ప్రభుత్వ విధానాలపై విమర్శలకు ప్రధానిశాస్త్రి సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

శ్రీ శాస్త్రి ప్రభుత్వంపై ప్రతిపాదించబడిన అవిశ్వాసతీర్మానాన్ని నేడు లోకసభ 252 ఓట్ల మెజారిటీతో త్రోసివేసింది. ఈ తీర్మానానికి అనుకూలముగా 66 ఓట్లు రాగా వ్యతిరేకిస్తూ 318 ఓట్లువచ్చాయి.

ప్రభుత్వవిధానాలపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలకు ప్రధాని సమాధానము చెప్పినతర్వాత ఈ తీర్మానంపై ఓటింగ్ జరిగింది. మధ్యాహ్నం ప్రతిపాదించిన యీ తీర్మానానికి 66 సభ్యుల మద్దతే లభించినది. ఓటింగులో ముగ్గురుసభ్యులు పాల్గొనలేదు. గంటసేపు ఇచ్చినసమాధానంలో ప్రధాని శాస్త్రి కాశ్మీర్ పరిస్థితి నాల్గవ పంచవర్ష ప్రణాళిక దేశ ఆహార స్థితి మున్నగు అంశాలను ప్రస్తావించారు.

పార్లమెంటు ప్రతిపక్షసమావేశములో అవిశ్వాస తీర్మానాలను ప్రతిపాదించడం వలపాటి అయిపోయిందని ఇదిఆరోగ్యకరమైన సాంప్రదాయంకాదని అందులో పాల్గొన్నవారిలో ఈతీర్మాన ప్రతిపాదన మరీ విచారకరమని ప్రధాని అన్నారు.

ఆహారపరిస్థితిని ప్రస్తావిస్తూ గడచిన ఆరువారాలు వర్షాలులేక ఆందోళన కల్గిందని ఇప్పుడుపరిస్థితి అభివృద్ధిచెందినదని పెద్దరైతులు మరియు టోకు వ్యాపారస్తులనుండి ధాన్యాన్ని రాబట్టడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని ప్రధానిచెప్పారు. దిగుమతిచేసుకునే ఆహారధాన్యాలతో కొరత ప్రాంతాల అవసరాల తీర్చగలమన్నారు. ఆహార సమస్యపరిష్కారానికై వ్యవసాయ ఉత్పత్తుల పెంచడమే సూర్యమని నాల్గవ ప్రణాళికలో వివిధ పద్ధులక్రింద వ్యవసాయాభివృద్ధికై రు. 4887 కోట్లు ఖర్చుచేయబడుతాయని వివరించారు.

ప్రణాళికావిధానంవల్ల తన విశ్వాసాన్ని పునరుద్ఘాటించ ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిలోనే గత పన్నెండుగు సంవత్సరాలలో జాతీయ ఆదాయాన్ని 69 శాతం పెంచడం సాధ్యమయిందని పబ్లిక్ విభాగం పరిశీలనలు సంతృప్తికరంగానే పనిచేస్తున్నాయని తెలిపారు.

కచ్ ప్రాంతాన్నిగూర్చి భోజరాజు కాలంనాటి చారిత్రిక పత్రాలు

ప్రధానికి అందజేయడానికి సాధు సహకార పరిషత్తు సంసిద్ధత

హరిద్వార్, ఆగస్టు 26

ఆధ్యాత్మిక మత వ్యవహారాలకు చెందిన సాధుసహకార పరిషత్తు అను సంస్థ ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రిని కలిసి కచ్ రాన్ ప్రాంతానికి సంబంధించిన భారత ప్రభుత్వవాదాన్ని నిరూపించగల ప్రాచీన పత్రాలను కొన్నింటిని అందజేయదలిచింది.

కచ్ ప్రాంతం భోజమహారాజు పరిపాలించిన కాలములో మహా నిర్వాణ అఖరకు దత్తంచేస్తూ జారీ చేసిన కొన్ని ధర్మశాసనాలూ సనదులూ ఈ పత్రాలలో ఉన్నాయట.

జెమినీ ప్రయోగాల్ని మీరే తిలకించండి

రష్యాకు జాన్సన్ ఆహ్వానం

వాషింగ్టన్, ఆగస్టు 26

ఈసారి కాముజరుపబోయే జెమినీ రోదసీ నౌకాప్రయోగాల్ని తిలకించ రమ్మని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ సోవియట్ రష్యాను ఆహ్వానించారు.

150 కోట్లఖర్చుతో కాము అంతరిక్ష పరిశోధనాగారాన్నే ప్రయోగించ దలిచామనీ, రోదసిలో మనం ఏమి చేయగలిగేదీ ఇది తెలుపగలదనీ మన దేశాల రక్షణకు కావలసిన శక్తిని కూడా ఇది ప్రసాదిస్తుందని జాన్సన్ వివరించారు.

వియత్నాం విషయాన్ని ఉటంకిస్తూ కమ్యూనిస్టులు తమ శాంతి ప్రతిపాదనలను అంగీకిస్తున్నారన్న విశ్వాసాన్ని జాన్సన్ వెల్లడించారు. అమెరికా శాంతికాముకతను ప్రపంచం గుర్తిస్తున్నదన్న ఆశాభావాన్ని కూడా వీరు ప్రకటించారు.

ప్రజా ప్రతినిధుల సభలోని రిపబ్లికన్ ప్రతిపక్ష నాయకులు, అధ్యక్షుని వియత్నాం విధానాలను విమర్శిస్తూ ఒక పత్రాన్ని విడుదల చేశారు. దాని ప్రభావాన్ని తగ్గించుటకే జాన్సన్ ఈసందర్భంలో ప్రయత్నించాడని అభిజ్ఞులు భావిస్తున్నారు.

అమెరికా ప్రజలంతా తమ వియత్నామ్ విధానాలను బలపరచుతున్నట్లు అధ్యక్షులు చెప్పారు.

.....

భారత భూభాగంలోకి పాకిస్తానీ దుండగుల ప్రవేశం

సింహళ ఎత్తిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 26

జమ్మూ-కాశ్మీర్‌లోకి పాకిస్తానీ సాయుధ దుండగుల అక్రమప్రవేశాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ సింహళానికి చెందిన 'డెయిలీనిస్' "కాశ్మీరులో ప్రస్తుతఅశాంతికిమూలం ఆరేడు నెలల క్రితం పాకిస్తాను ఎంతో ఆలోచించి చేసుకున్న పథకమేనని, సాయుధ పాకిస్తానీదుండగులు భారత భూభాగంలో ప్రవేశించియీఅశాంతినికలిగించారనీ, వారిసంఖ్య రెండువేలమందని ఏడువేల వరకూ వుండవచ్చునని అంచనా అనీ, కాశ్మీరులో పరిస్థితి అదుపులో వుండడము అదృష్టమనీ" వ్రాసింది.

లండన్ నుంచి వెలువడే ఫయినాన్షియల్ టైమ్సు పత్రిక కలకత్తా విలేకరి యిలా వ్రాశారు. "సాయుధపాకిస్తానీ దుండగుల బలగాన్ని బట్టిచూస్తే, యిదిముందుగా వేసుకున్న పథకంప్రకారమేనని తేటతెల్లమవుతోంది. విధ్వంసకార్యములో సంతృప్తిపడక, సంపూర్ణ విప్లవాన్ని తీసుకురావాలని పాకిస్తాను దేశ్యం."

నగర కార్పొరేషన్ చతుర్థప్రణాళిక

పారిశుద్ధ్యసౌకర్యాలు, మురికి పేటల నిర్మూలనకు ప్రాధాన్యం

హైదరాబాదు, ఆగస్టు 26

భూగర్భ మురుగు కాల్వలు మురికిపేటల నిర్మూలన స్కీములకు తగు ప్రాధాన్యాన్నిస్తూ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ రు. 12 కోట్ల వ్యయంతో తన నాల్గవ ప్రణాళికను సిద్ధం చేసింది. దీనిలో పై రెండు స్కీములకుగాను నగరు. 125 లక్షలు రు. ఒకకోటి మూడులక్షలు ప్రత్యేకించ బడినవి.

కొత్తపార్కుల వేయడానికి ఉన్న పార్కుల అభివృద్ధి పరచుటకు రు. 20 లక్షలు ఖర్చుచేయ బడుతాయి.

హైదరాబాదు నగర మేయర్ ఎం. ఆర్. శ్యామ్‌రావు నేడు పత్రికా ప్రతినిధులకు యీ సమాచారాన్ని తెలిపారు. పథకానికి రు. 18 లక్షల ఖర్చుతో మూడు మురికిపేటల నిర్మూలన స్కీములు అమలుపరచ బడుతున్నాయని ఇవి ఒక సంవత్సరము లోగా పూర్తియై 450 కుటుంబాలకు ఆధునిక పారిశుద్ధ్యసౌకర్యాలుగల ఇండ్లు లభిస్తాయని వివరించారు.

పార్కు నిర్మాణం మరియు విహార స్థలముగా హుసేన్ సాగర్ తెరువుకట్ట క్రింది ప్రాంతాన్ని అభివృద్ధి చేయుటకు ఒక స్కీము సిద్ధం చేయబడిందని 280 ఎకరాల స్థలాన్ని సేకరించుటకు ప్రయత్నం జరుగుతున్నదన్నారు. నగరమేయర్- ఇతర పార్కులు బాణాలు హోటళ్ళు లాడ్జింగ్ హౌస్ నిర్మాణానికి రు 80లక్షలుఖర్చు చేయబడుతుంది.

నగర మధ్యంలో మూసీనది మధ్యగల ఇమ్లిబన్‌ను అభివృద్ధి పరచడానికి మరోస్కీము చేపట్ట బడింది.

రాకపోకలు

శాసనమండలి అధ్యక్షుని పర్యటన

ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఆగస్టు 28వ తేదీన మచిలీపట్టణానికి బయలుదేరివెళ్తారు. అక్కడ సాయంకాలం 5 గంటలకు కృష్ణాజిల్లా సాంఘిక సేవా కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. మర్నాడు విజయవాడలో జరిగే విశ్వవాద సత్యనారాయణ సన్మానసభకు అధ్యక్షత వహిస్తారు. 31వ తేదీన మచిలీపట్టణములో రేవు అభివృద్ధి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు మర్నాడు గుంటూరువెళ్ళి జిల్లా పరిషత్తు సిబ్బంది క్వార్టర్ల శంకుస్థాపన సందర్భంలో సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. తిరిగి వీరు సెప్టెంబర్ 2వ తేదీన రాజధానికి చేరుకుంటారు.

ఎక్సయిజు మంత్రి పర్యటన

ఎక్సయిజు, మద్యనిషేధ, సాంస్కృతిక వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు సెప్టెంబర్ 2వ తేదీన వాత్లేరునుంచి శ్రీనాథకు బయలుదేరి వెళ్తారు. మర్నాడు తూర్పుగోదావరి జిల్లాలోని పురాతన్తు విషయకంగా ప్రధానమయిన స్థలాలను సందర్శిస్తారు. వీరు సెప్టెంబర్ 5వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

కర్నూలు విద్యార్థుల సమ్మె

కర్నూలు, ఆగస్టు 26

శనివారాలందు అర్ధదినం మాత్రమే పాఠశాలలు పని చేయాలని కోరుతూ ఈ ఉదయం స్థానిక మున్సిపల్ హైస్కూలు విద్యార్థులు తరగతులకు హాజరుకాకుండా సమ్మె చేశారు. పాఠశాలాధికారులు శనివారంనాడు పూర్తిగా పాఠశాల పని చేయాలని నిర్ణయించారట; పాఠశాల ఆవరణలో ప్రభుత్వ పరీక్షలు జరిగినప్పుడు పాఠశాలను మూసి వేయవలసి వచ్చింది కనుక ఆ దినాలలోటును భర్తీ చేయడం కోసం అధికారులీ నిర్ణయం గైకొన్నారు.

భూములు కావలెను

ప్రాజెక్టులు పెంచుటకు అనువైన భూములు అమ్మదలచిన వారు విరములతో యీ దిగువ అడ్రసు వారిని కలుసుకొనగోరెదను.

నర్రా ప్రహ్లాదుడు

న్యూ వసంతవిహార్ హోటల్

అబిడ్ రోడ్

హైదరాబాద్.

ఫోన్ : 42878

మున్సిపల్ మంజూరీతో

800 & 400 చ గజముల మధ్యన గల 48 ప్లాట్లు విజయనగర్ & మెహిదీపట్నం కాలనీల ప్రక్కన ఆసిఫ్‌నగర్ మెయిన్ రోడ్ పై "గ్రీన్ పార్క్" గా ప్రఖ్యాతిగాంచి నూతనముగా అభివృద్ధిచెందిన కాలనీ పాపుల కేంద్రములు మరియు 40' వెడల్పురోడ్లతో 5 ఎకరములలో ఏర్పడిన కాలనీ ప్రతి ప్లాటు ఒకేతుదివేలంలో అమ్మివేయుటకు త్వరలో ఏర్పాటుచేయబడుచున్నది.

ఇతర వివరములకు:

సూఫీబ్రదర్స్: ప్రాపర్టీ అక్షనీర్స్ (రిజిష్టర్డ్)

11-1-865, ఆగాపుర, హైదరాబాద్,

ఫోన్: 46627.

"గ్రీన్ పార్క్" ప్రక్కన

అ[illegible]

మెసర్స్: హైద్రాబాద్ రాష్ట్ర ఆర్థిక డిప్యూటీమంత్రి సింపెనీ

171, ఛాపల్ రోడ్ (స్టేన్లీ గర్ల్స్ స్కూల్) హైదరాబాద్

ఫోన్: 84248, వారిచే నిర్వహింపబడును

(B. A. P.)

నేడే సా॥ 2-30కు మ్యాట్నీతో ప్రారంభం

రాహత్ మహల్ - ముషీరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

శ్రీకాంత్ ప్రొడక్షన్స్: సతీసులోచన (తెలుగు)

(అంధ్రదేశ్)

తా॥ అంజలీదేవి, ఎన్. టి. రామారావు, ఎస్.వి. రంగారావు రమణారెడ్డి.

దర్శకుడు: రజనీకాంత్

ప్రేక్షకుల కోర్కెపై నేడే సా॥ 2-30 కు మ్యాట్నీతో విడుదల

కాబూ మూవీస్:

మంచి మనసులు

నిర్మాత: సి. సుందరం — దర్శకుడు: ఆదుర్తి — సంగీతం: కె. వి. మహదేవన్

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, జానకి, వాసంతి, రంగారావు, సూర్యకాంతం, నాగభూషణం.

దిల్షాద్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

శ్రీ ఫిల్మ్స్

4వ సంయుక్త వారం

ప్రతి సన్నివేశమును చూచి ఆనందించండి

గంగా చిత్రా సమర్పించు:

చాంద్ ఔర్ సూరజ్

తా॥ అశోక్ కుమార్, ధర్మేంద్ర, నిరూపరాయ్, తనూజ, ధుమల్, సజ్జన్, అనిత్ సేన్, జానీవిస్కీ, మధుమతి, తరుణ్ బోస్,

నిర్మాత, దర్శకుడు: దులాల్ గుహ — సంగీతం: సలీల్ చౌదరి

రాయల్ — హైదరాబాదు — మినర్వా — సికింద్రాబాదు

ప్రతిరోజు 3 ఆటలు: 8-15, 6-30, 9-30

శ్రీ సిని కార్పొరేషన్ రిలీజ్

12వ సంయుక్త వారం

ప్రముఖ తారాగణం చక్కనికంతా సన్నివేశంలో ఆకర్షణీయమైన వినోదవంతమైన చిత్రం

జి. పి. సిప్పీ ఫిల్మ్స్:

మేరా సనమ్

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: అమర్ కుమార్ — సంగీతం: ఓ. పి. నయ్యర్ — లిరిక్స్: మజ్రూహ్

తా॥ ఆషాపారేఖ్, విశ్వజిత్, ప్రాణ్, రాజేంద్రనాథ్, ధుమల్, అచలపరదేశీ, వజీర్ హుసేన్, దేవ్ కిషన్, ముమ్‌తాజ్.

లిబర్టీ — అమీర్‌బాగ్, హైదరాబాద్ — ప్రకాష్ — మంగళ్ హాట్, హైదరాబాద్ — నటరాజ్ — సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 8-15, 6-30, 9-45

శ్రీ కాలాజీ పిక్చర్స్ రిలీజ్

Edited Printed and published by N. Narothm Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad (A.P.)

3-9-65 శుక్రవారం గొప్ప విడుదల

భారతీయ చలనచిత్రరంగంలో ప్రథమవర్ధాయు కలియచున్న ముగ్గురు ప్రముఖుల ప్రచండమైన అసమాన గాథాచిత్రం

ఎ. ఆర్. ఖాన్ ప్రెజెంట్స్:

సంగమ్ ఫిల్మ్స్:

హమ్ సబ్ ఉస్తాద్ హైం

దర్శకత్వం: మారుతి — నిర్మాణం: ఏ. వి. మోహన్ — సంగీతం: లక్ష్మీకాంత్-ప్యారేలాల్

తా॥ కిషోర్‌కుమార్, అమిత, చారాసింగ్, షేక్ ముక్తార్, బేలాబోస్, మారుతి.

ప్యాలెస్ — హైదరాబాద్ — మనోహర్ — సికింద్రాబాద్

శ్రీ రామకృష్ణా పిక్చర్స్ రిలీజ్